


PRAJA PRASHNA
# ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక
సంపుటి: 5 సంచిక: 219, పేజీలు - 08
గురువారం, జనవరి 22, 2026 వెల: 5 రూ/.
హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD




## తెలంగాణ మున్సిపల్ ఎన్నికలపై
# బీజేపీ అధిష్టానం ఫోకస్

### – వారికి కీలక బాధ్యతలు!

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ మున్సిపల్ ఎన్నికలపై బీజేపీ అధిష్టానం దృష్టిసారించింది. తెలంగాణలో త్వరలో జరగనున్న మున్సిపల్, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల పర్యవేక్షణకు ఇంఛార్జీని ప్రకటించింది. మహారాష్ట్ర ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న ఆశిష్ షెలార్?ను రాబోయే తెలంగాణ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలకు పార్టీ ఇన్?ఛార్జ్?గా నియమించింది. బీజేపీ నూతన అధ్యక్షుడిగా నితిన్ నబీన్ మంగళవారం బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే. పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన కొన్ని గంటల్లోనే పలు రాష్ట్రాల్లో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి సారించారు. జనవరి 29న జరగనున్న చండీగఢ్ మేయర్ ఎన్నికకు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వినోద్ తావ్డేను పార్టీ పరిశీలకునిగా నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు. రాబోయే గ్రేటర్ బెంగళూరు కార్పొరేషన్ ఎన్నికలకు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రామ్ మాధవ్?ను పార్టీ ఇన్‌ఛార్జ్‌గా నితిన్ నబీన్ నియమించారు.తెలంగాణ విషయానికి వస్తే రాష్ట్రంలో త్వరలో 117 మునిసిపాలిటీలు, 6 మునిసిపల్ కార్పొరేషన్లకు ఎన్నికల షెడ్యూల్ జారీ చేయడానికి రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నాహాలు చేస్తోంది. ఈ క్రమంలోనే ప్రధాన రాజకీయ పార్టీలు దృష్టి సారించాయి. ఈ క్రమంలోనే తెలంగాణ మున్సిపల్ ఎన్నికలపై బీజేపీ అధిష్టానం ఫోకస్ పెంచింది. ఈ క్రమంలోనే బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబీన్, మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలకు పార్టీ ఇన్‌ఛార్జ్, సహ-ఇన్‌ఛార్జ్‌లను నియమించారు.మహారాష్ట్ర మంత్రిగా ఆశిష్ షెలార్‌ను

2లో..



## ఉగ్రవాద వ్యతిరేక పోరాటంలో ప్రపంచ దేశాల సహకారం అవసరం

### – భారత విదేశాంగ మంత్రి జైశంకర్



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** భారత్, స్పెయిన్ రెండూ ఉగ్రవాద బాధిత దేశాలనేనని కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ తెలిపారు. టెర్రరిజాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రపంచం సహించకూడదని అన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో ప్రపంచ దేశాల సహకారం అవసరమని అభిప్రాయపడ్డారు. ఢిల్లీలో స్పెయిన్ విదేశాంగ మంత్రి జోస్ మాన్యుయెల్ అల్బారెస్‌తో జైశంకర్ భేటీ అయ్యారు. ఈ క్రమంలో ఇరుదేశాలు ఎదుర్కొంటున్న ఉమ్మడి సవాళ్ల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. "ప్రపంచంలో పరిణామాలు క్రమంగా మారుతున్నాయి. ఉమ్మడి సవాళ్లపై దేశాలు పరస్పరం సహకరించడం గతంలో కంటే ఇప్పుడు చాలా అవసరం. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో ఈ సహకారం మరింత అవసరం. భారత్, స్పెయిన్ రెండూ ఉగ్రవాద బాధిత దేశాలు. ఉగ్రవాదాన్ని ప్రపంచ దేశాలు సహించకూడదు. టెర్రరిజం పట్ల జీరో టాలరెన్స్ ప్రదర్శించాలి." అని కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ అభిప్రాయపడ్డారు.అలాగే స్పెయిన్ లోని కార్డోబాలో జనవరి 18న జరిగిన రైలు ప్రమాదంపైనా జైశంకర్ స్పందించారు. ఆ రైలు యాక్సిడెంట్‌లో మరణించిన 40 మంది మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. క్షతగాత్రులు త్వరగా కోలువాలని ఆకాక్షించారు. కాగా, పట్టాలు తప్పిన హైస్పీడ్ రైలును మరో హైస్పీడ్ రైలు ఢీకొనడంతో స్పెయిల్?లో దుర్ఘటన జరిగింది. ఈ యాక్సిడెంట్?లో 40 మంది చనిపోగా, మరో 150 మందికిపైగా గాయపడ్డారు. అలాగే ఇరుదేశాల మధ్య ఉన్న సాంస్కృతిక సంబంధాలను జైశంకర్ హైలెట్ చేశారు. యోగా, ఆయుర్వేదం, భారతీయ సంస్కృతి స్పెయిన్‌లో ప్రాచుర్యం పొందాయని అన్నారు. స్పానిష్ భాష, సంస్కృతిపై భారత్‌లో ఆసక్తి పెరుగుతోందని పేర్కొన్నారు. "యూరోపిన్ యూనియన్‌లో భాగమైన స్పెయిన్ భారతదేశ అగ్ర వాణిజ్య భాగస్వాములలో ఒకటి. ఇరుదేశాల ద్వైపాక్షిక వాణిజ్యం 8 బిలియన్ డాలర్లు దాటింది. ఆర్థిక భాగస్వామ్యం ఇరు దేశాల బంధాలకు ఒక కీలకమైన స్తంభంలాంటిది. స్పానిష్ కంపెనీలు భారత్‌లో ముఖ్యంగా మౌలిక సదుపాయాలు, పునరుత్పాదక ఇంధనం, ఇంజినీరింగ్, స్మార్ట్ సిటీలలో పెట్టుబడులు పెడుతున్నాయి. భారతీయ కంపెనీలు స్పెయిన్?లో ఐటీ, ఫార్మాస్యూటికల్స్, ఆటోమోటివ్ భాగాలలో ఇన్వెస్ట్ చేస్తున్నాయి. ఈ వ్యాపార సహకారాన్ని మరింతగా పెంచుకోవడానికి భారత్ కృషి చేస్తోంది. " అని జైశంకర్ వెల్లడించారు.

## గుంపు మేస్త్రీ, గుంటనక్క
# కలిసే ఉన్నారు

### – ఫోన్ ట్యాపింగ్ పేరుతో రాజకీయ డ్రామా మొదలుపెట్టారన్న కవిత




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఫోన్ ట్యాపింగ్ కేసు విషయంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ పేరుతో రాజకీయ డ్రామా మొదలుపెట్టారని తెలిపారు. గుంపు మేస్త్రీ, గుంటనక్క కలిసే ఉన్నారని, ఫోన్ ట్యాపింగ్ పేరుతో డ్రామా ఆడుతున్నారని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల సమయంలోనే ఎందుకు విచారణ చేపట్టారని ప్రశ్నించారు. ఈ విచారణ తుది దశకు చేరతుందనే నమ్మకం

2లో..

# అమరావతికి చట్టబద్ధత

### – పార్లమెంట్‌లో బిల్లుకు కేంద్రం సన్నాహాలు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** అమరావతి పై కేంద్రం నుంచి బిగ్ అప్డేట్ అందుతోంది. సుదీర్ఘ కాలంగా రైతులు, ప్రభుత్వం కోరుకున్న విధంగా నిర్ణయం జరగనుంది. ఇందు కోసం ముహూర్తం ఖరారైంది. 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తిరిగి అమరావతి కేంద్రంగా వరుస నిర్ణయాలు తీసుకుంటున్నారు. కేంద్రం ఆర్థికంగా తోడ్పాటు అందించింది. మూడేళ్ల కాల పరిమితి తో నిర్మాణాలు చేపట్టారు. కాగా ఇప్పుడు కేంద్రం కీలక నిర్ణయం ఆమోదం దిశగా అడుగులు వేస్తోంది. ఈ మేరకు చేస్తున్న కసరత్తు తుది దశకు చేరింది. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి చట్టబద్ధతకు రంగం సిద్ధం అయింది. వచ్చే వారం పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. దీంతో, ఈ సారి జరిగే క్యాబినెట్ భేటీలో ఆమోదం తర్వాత పార్లమెంట్లో బిల్లు పెట్టేందుకు సిద్ధమైనట్లు సమాచారం. పదేళ్లపాటు రెండు రాష్ట్రాలకు రాజధానిగా ఉన్న హైదరాబాద్ కాలపరిమితి 2024 జూన్ రెండు తో ముగిసింది. రాష్ట్ర విభజన సమయంలో పదేళ్ల పాటు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఖరారు చేసారు.దీంతో 2024 జూన్ 2 నుంచి రాజధానిగా అమరావతిని ప్రకటించాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. దీని పైన రాజధాని ఎంపిక ప్రక్రియ ,నిర్మాణాలపై కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం అధికారికం గా వివరాలు సమర్పించింది. తేదీ నుంచి కేంద్ర హోం శాఖ అడిగిన సమాచారం ఇవ్వటంతో పాటుగా తేదీ పైన స్పష్టత ఇచ్చింది. 2024 జూన్ 2 నుంచే రాజధానిగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. ఏపీ ప్రభుత్వం నుంచి వచ్చిన అభ్యర్ధన పైన కేంద్ర హోం శాఖ సంబంధిత

2లో..

## టాటా గ్రూప్ చైర్మన్‌తో
# సీఎం రేవంత్ రెడ్డి భేటీ

### – స్పోర్ట్స్ స్టేడియంల అభివృద్ధిపై ఆసక్తి

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) దావోస్ లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో టాటా గ్రూప్ చైర్మన్ ఎన్. చంద్రశేఖరన్?తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రైజింగ్ విజన్- 2047, ప్రభుత్వ విధానాలు, రాష్ట్రంలో ఉన్న పారిశ్రామిక అనుకూల వాతావరణాన్ని టాటా చైర్మన్ కు వివరించారు. తెలంగాణ రాష్ట్రం రూపొందించిన దీర్ఘకాలిక అభివృద్ధి ప్రణాళికలను వివరించారు. భవిష్యత్ అవసరాలకు ప్రణాళికాబద్ధమైన ఆలోచన విధానంపై టాటా చైర్మన్ చంద్రశేఖరన్ ప్రశంసించారు. పెట్టుబడుల కోసం కాకుండా, విధానాలు, ఫ్యూచర్ విజన్ ను

2లో..



## సరూర్ నగర్ చెరువును టేకోవర్ చేసుకుంటాం

### – హైడ్రా కమిషనర్ రంగనాథ్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** సరూర్ నగర్ మినీ ట్యాంక్‌బండ్‌ను తమ ఆధీనంలోకి తీసుకుంటామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సరూర్ నగర్ చెరువును

2లో..

# ఏపీకి పెట్టుబడుల ప్రవాహం

### – దావోస్‌లో చంద్రబాబు దూకుడు

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ప్రపంచ ఆర్థిక సదస్సు వేదికగా ఆంధ్రప్రదేశ్ కు పెట్టుబడులను ఆకర్షించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తలమునకలై ఉన్నారు. దావోస్ పర్యటన మూడో రోజున ఆయన ప్రపంచ ప్రఖ్యాత పారిశ్రామిక దిగ్గజాలతో వరుస సమావేశాలు నిర్వహించారు. రాష్ట్రానికి భారీ పరిశ్రమలను తీసుకురావడమే లక్ష్యంగా జరిపిన ఈ చర్చలు ఫలవంతమయ్యాయి. ముఖ్యంగా ఉక్కు, పర్యాటకం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి కీలక రంగాల్లో పెట్టుబడులకు మార్గం సుగమం అయింది. అనకాపల్లి స్టీల్ ప్లాంట్ కు ముహూర్తం ఖరారు దావోస్ లోని ఏపీ లాంజ్ లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో అర్సెల్లార్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ లక్ష్మీ మిట్టల్, సీఈవో ఆదిత్య మిట్టల్ సమావేశమయ్యారు. ఈ కీలక భేటీలో మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్ కూడా పాల్గొన్నారు. అనకాపల్లి జిల్లాలో అర్సెల్లార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ సంస్థ నిర్మించ తలపెట్టిన భారీ ఉక్కు కర్మాగారం పురోగతిపై ఈ సమావేశంలో ప్రధానంగా




2లో..

## ఒకడు సంచులు మోసేటోడు...
# ఇంకొకడు చెప్పులు మోసేటోడు

### – కాంగ్రెస్,బీజేపీలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) సింగరేణిలో దేశ చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో భారీ దోపిడీ జరుగుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. ఎన్నికల ముందు స్కీములు అంటూ ప్రజలను మభ్యపెట్టి, అధికారంలోకి వచ్చాక స్కాములకే కాంగ్రెస్ పాలన పరిమితమైందని ధ్వజమెత్తారు. కోల్ బెల్ట్ నుంచి వచ్చిన ప్రజలు ఈ మోసాన్ని తప్పక గుర్తించాలని సింగరేణి అంశమే కాంగ్రెస్ అసలుస్వరూపాన్ని బయటపెడుతోందని స్పష్టం చేశారు. ఈ అంశంపైన మెత్తం మంత్రులు తేలు కుట్టిన దొంగల్ల కనీసం మాట్లాడం లేదని కెటిఅర్ అరోపించారు. తెలంగాణ భవన్‌లో

2లో..

# రాష్ట్రం ముందుకొస్తే.. కేంద్రం పరిశీలిస్తుంది

### – సింగరేణి అక్రమాలపై కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) సింగరేణి కాలరీస్ సంస్థలో గత బీఆరచవతీతీచస్ ప్రభుత్వంతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ హయాంలో జరిగినట్లుగా చెప్తున్న అక్రమాలపై తాము సీబీఐ విచారణకు సిద్ధమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటించారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన ప్రెస్?మీట్?లో ఆయన మాట్లాడారు. ఒడిశాలోని నైని బొగ్గు గని టెండర్ల వ్యవహారంలో బీఆరచవతీతీచస్ నేతలు చేస్తున్న ఆరోపణలపై సీబీఐ విచారణకు సిద్ధమని ప్రకటించారు. నైని గని గురించి విచారణ కోరుతున్న బీఆరచవతీతీచస్ నేతలు, తమ హయాంలో తాడిచర్ల గనిని ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టిన వైనంపై ఎందుకు మౌనంగా ఉన్నారు అని నిలదీశారు. గత పదేళ్లలో సింగరేణిని రాజకీయ అవసరాలకు వాడుకొని, సంస్థ ఆర్థిక పునాదులను దెబ్బతీశారని కిషన్ రెడ్డి మండిపడ్డారు. వాటిపైనా విచారణకు సిద్ధమన్నారు. సింగరేణిలో ప్రస్తుతం జరుగుతున్న టెండర్ల

2లో..




## మున్సిపల్ ఎన్నికలకు ముందు
# కమిషనర్ల బదిలీ

### – తెలంగాణలో 47 మందికి స్థానచలనం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) 2026 మున్సిపల్ ఎన్నికలకు ముందు తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 47 మంది మున్సిపల్ కమిషనర్లను బదిలీ చేసింది. నిష్పాక్షికంగా ఎన్నికల నిర్వహించేందుకు జీహెచచవతీతీచంసీ, కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో ఈ బదిలీలు చేపట్టింది. ఈ మేరకు పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. త్వరలో రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎసచవతీతీచసీ మార్గదర్శకాల మేరకు కమిషనర్లను బదిలీ చేస్తూ పురపాలక శాఖ ఉత్తర్వులు ఇచ్చింది. సొంత జిల్లాల్లో




2లో..

# తెలంగాణ మున్సిపల్ ఎన్నికలపై బీజేపీ అధిష్టానం ఫోకస్

రాబోయే తెలంగాణ మునిసిపల్, కార్పొరేషన్ ఎన్నికలకు పార్టీ ఇన్‌ఛార్జ్‌గా నితిన్ నబీన్ నియమించారు. రాజస్థాన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు అశోక్ పర్నామి, బీజేపీ రాజ్యసభ ఎంపీ రేఖా శర్మలను సహ-ఇన్‌ఛార్జ్‌లుగా ప్రకటించారు.ఇక, తెలంగాణ అధికార కాంగ్రెస్‌కు తామే ప్రత్యామ్నాయని రాష్ట్ర బీజేపీ నేతలు చెబుతున్నారు. ఈ క్రమంలోనే త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలపై దృష్టి సారించిన బీజేపీ రాష్ట్ర నాయకత్వం అంతర్గత సర్వేలు కూడా నిర్వహించింది. అంతేకాకుండా సన్నాహక సమావేశాలు నిర్వహించింది. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ద్వారా ప్రాతినిధ్యం ఉన్న పలు మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్‌లలో పార్టీ విజయం సాధించే అవకాశాలు ఉన్నాయని ఆలోచనతో బీజేపీ రాష్ట్ర నాయకత్వం ఉంది. ఈ క్రమంలోనే పార్టీలోని ముఖ్య నేతలను జిల్లా స్థాయి ఇన్‌ఛార్జ్‌లుగా నియమించి, బూత్ స్థాయి సమీకరణపై దృష్టి సారించి ప్రచారం చేయడానికి ప్రణాళికలను సిద్ధం చేసుకుంటుంది.

## అమరావతికి చట్టబద్ధత

కేంద్ర మంత్రిత్వ శాఖలను అభిప్రాయాలు కోరింది. కాగా కేంద్ర మంత్రిత్వ శాఖలు తమ అభిప్రాయాలను వెల్లడించాయి. ఇంకా పట్టణాభివృద్ధి, న్యాయశాఖలు తమ అభిప్రాయాలు వెల్లడించాల్సి ఉంది.ఈ బడ్జెట్ సమావేశాల్లోనే రాజధాని ప్రకటించేందుకు చర్యలు తీసుకున్నట్లు సమాచారం. దీనికి ముందే మరోసారి ఏపీ ప్రభుత్వంతోనూ చర్చించనుంది. పార్లమెంట్లో బిల్లు ప్రవేశపెట్టేముందు క్యాబినెట్లో చర్చించి తుది ఆమోదం ఇవ్వనున్నారు. ఈ మేరకు క్యాబినెట్ నోట్ తయారీలో హోంశాఖ నిమిగ్నమైనట్లు అధికార వర్గాల సమాచారం. తాజాగా అమరావతి రైతులు సైతం ఇదే అంశం పైన ఏపీ ప్రభుత్వం వద్ద ప్రస్తావించారు. ప్రభుత్వం మారినా అమరావతే రాజధానిగా కొనసాగే విధంగా చట్టబద్దత కావాలని డిమాండ్ చేసారు. ఏపీ ప్రభుత్వం కేంద్రంతో చేసిన సంప్రదింపులు.. చర్చల ఫలితంగా ఈ బడ్జెట్ సమావేశాల్లోనే ఏపీ రాజధానిగా అమరావతికి రాజ ముద్ర ఖాయంగా కనిపిస్తోంది.

## గుంపు మేస్త్రీ, గుంటనక్క కలిసే ఉన్నారు

లేదని చెప్పారు. ఈ విచారణ వల్ల తనలాంటి బాధితులకు న్యాయం జరుగుతుందని తాను భావించడం లేదని అన్నారు.బలహీన వర్గాలకు పొలిటికల్ పవర్ వచ్చినపుడే సమాజం బాగుపడుతుందని కవిత చెప్పారు. యువత, మహిళలు ఎక్కడ పోటీచేసినా జాగృతి మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. బీసీ వర్గాన్ని మభ్యపెడుతూ, మున్సిపల్ ఎన్నికల్లో వారికి 42 శాతం వాటా కూడా ఇవ్వకుండానే ప్రభుత్వం ఎన్నికలకు వెళుతోందని విమర్శించారు. సికింద్రాబాద్?ను జిల్లా చేయాలి అని, అలాగే పీవీ నరసింహారావు పేరు ఏదో ఒక జిల్లాకు పెట్టాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా ఉద్యమకారులను పట్టించుకోలేదని కవిత విమర్శించారు. ట్యాంక్‌బండ్‌పై ఆంధ్రావారి విగ్రహాలే ఉన్నాయని, తెలంగాణ మహనీయుల విగ్రహాలు లేవని చెప్పారు. ఆంధ్రవారి విగ్రహాలను తొలగించాలని తాను చెప్పడం లేదని తెలంగాణవారి విగ్రహాలను కూడా పెట్టాలని చెబుతున్నానని అన్నారు.

## టాటా గ్రూప్ చైర్మన్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

ప్రపంచానికి పరిచయం చేయడమే లక్ష్యంగా తెలంగాణ ముందుకెళ్తోందని ఆయన అభినందించారు. హైదరాబాద్? లోని ప్రధాన క్రీడా మైదానాలను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దే ఆలోచనలను ముఖ్యమంత్రి టాటా గ్రూప్ చైర్మన్ తో పంచుకున్నారు.స్పోర్ట్స్ స్టేడియం అభివృద్ధి లో భాగస్వామ్యం పంచుకునేందుకు, ప్రభుత్వం తో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు చంద్రశేఖరన్ తెలిపారు. దేశంలో ప్రతిభ ఉన్నా.. దానికి తగిన మౌలిక సదుపాయాలు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. యువత నైపుణ్యాల అభివృద్ధిపై కూడా చర్చించారు. 65 ప్రభుత్వ ఐటీఐలను ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా మార్చడంలో టాటా టెక్నాలజీస్? తో కలిసి పనిచేస్తున్నామని సీఎం తెలిపారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలను స్కిల్ సెంటర్లుగా అభివృద్ధి చేసే ప్రణాళికలను వివరించారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఆనంద్ మహీంద్రా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. 2036 ఒలింపిక్స్ లో భారత్ పతకాలు సాధించేలా క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధి లక్ష్యాలను వివరించారు. హైదరాబాద్ లో చేపడుతున్న మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టుపై టాటా ఛైర్మన్ ఆసక్తి చూపారు. రాజస్థాన్, మహారాష్ట్రలో నీటి వనరుల పునరుద్ధరణలో టాటా గ్రూప్ అనుభవాన్ని గుర్తుచేస్తూ, మూసీ అభివృద్ధిలో భాగస్వామిగా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. మూసీ నది చుట్టూ ఆర్థిక కార్యకలాపాలు పెరిగేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. మరోవైపు రాష్ట్రంలో హోటళ్లు, రిసార్టులు ఏర్పాటు చేసే అంశంపై ఈ సమావేశం లో చర్చలు జరిగాయి. మేడారం, వేములవాడ, భద్రాచలం వంటి ఆలయ ప్రాంతాల్లో హోటళ్ల ఏర్పాటుకు టాటా గ్రూప్ ఆసక్తి చూపింది. శ్రీశైలం రహదారి వెంబడి అంతర్జాతీయ స్థాయి రిసార్ట్ ఏర్పాటుపై సానుకూలంగా స్పందించింది. ఏఐ డేటా సెంటర్లు, సెమీ కండక్టర్, ఈవీ తయారీ రంగాల్లో తెలంగాణలో కొత్త పరిశ్రమలు నెలకొల్పే అవకాశాలపై టాటా చైర్మన్ ఆసక్తి ప్రదర్శించారు. ఇక ఈ సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితోపాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సరూర్ నగర్ చెరువును టేకోవర్ చేసుకుంటాం

పునరుద్ధరిస్తామని ఆయన అన్నారు. బుధవారం ఆయన సరూర్ నగర్ చెరువును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సుమారు 150 ఎకరాల్లో ఉండే ఈ చెరువు ప్రస్తుతం 90 ఎకరాలకు పరిమితమైందని అన్నారు. గతంలో జరిగిన నిర్మాణాల జోలికి వెళ్లకుండా ప్రస్తుతం ఉన్న 90 ఎకరాలను అభివృద్ధి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.చెరువులోకి మురుగు నీరు రాకుండా చర్యలు చేపడతామని రంగనాథ్ తెలిపారు.

చెరువు పూడికతీత కూడా చేపడతామని అన్నారు. ఇదివరకే హైడ్రా స్వాధీనం చేసుకున్న బతుకమ్మ కుంట ఎంత ఆహ్లాదకరంగా తయారయిందో చూశారని, సరూర్ నగర్ చెరువును కూడా ఏడాదిలో పునరుద్ధరిస్తామని ఆయన పేర్కొన్నారు.గోల్కొండ కోట ప్రాంగణంలో చారిత్రక కటోరా హౌస్ పరిరక్షణకు హైడ్రా పూర్తి సహకారం అందిస్తుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. 450 ఏళ్ల చరిత్ర ఉన్న ఈ నీటి వనరును కాపాడేందుకు 'నిర్మాణ్' ఎన్‌జీవో ముందుకు వచ్చిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ఆర్కియాలజీ శాఖ సంరక్షణలో ఉన్న ఈ చెరువును హైడ్రా కమిషనర్ సందర్శించారు.కటోరా హౌస్‌కు పూర్వవైభవం తెచ్చేందుకు సహకరించాలని కోరిన నేపథ్యంలో హైడ్రా కమిషనర్ పరిశీలించారు. ఈ నీటి వనరును కాపాడేందుకు తీసుకుంటున్న చర్యలను హైడ్రా కమిషనర్‌కు 'నిర్మాణ్' ఎన్‌జీవో తరఫున పనులు పర్యవేక్షిస్తున్న కల్పనా రమేశ్, ఆర్కియాలజీ విభాగం అధికారులు వివరించారు. నీటి ట్యాంక్?లో చెత్త వేయ?డానికి వీలు లేకుండా ఎత్తైన ఫెన్సింగ్ ఏర్పాటు చేయడంతో పాటు, చుట్టూ పాత్‌వే అభివృద్ధి చేయాలని భావిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ చారిత్రక నీటి వనరులోంచి వేసిన మురుగునీటి పైపు లైనుకు ప్రత్యామ్నాయం చూపేందుకు సహకరించాలని హైడ్రా కమిషనర్‌ను వారు కోరారు. అభివృద్ధి పనులకు అడుగడుగునా ఆటంకాలు ఏర్పడుతున్నాయని, హైడ్రా సహకారంతో కటోరా హౌస్‌కు పూర్వ వైభవం తీసుకువస్తామని వారు అన్నారు. చారిత్రక చెరువులను కాపాడడంలో హైడ్రాకు ఉన్న అనుభవం కటోరా హౌస్ అభివృద్ధికి దోహదపడాలని అభ్యర్థించారు. జలాశయం పునరుద్ధరణకు హైడ్రా పూర్తిస్థాయిలో సహకరిస్తుందని, అలాగే ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తామని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. చారిత్రక జలవనరుల సంరక్షణ అత్యంత అవసరమని కమిషనర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. దీని అభివృద్ధికి సంబంధించి కార్యక్రమాలను నివేదించాలని 'నిర్మాణ్' ఎన్‌జీవో, ఆర్కియాలజీ విభాగం అధికారులను కమిషనర్ కోరారు.

## మున్సిపల్ ఎన్నికలకు ముందు కమిషనర్ల బదిలీ

పనిచేస్తున్న వారు, ఒకేచోట సుదీర్ఘ కాలం పనిచేస్తున్న అధికారులను పరిపాలనాపరమైన కారణాలతో పాటు పదోన్నతులపై బదిలీ చేసింది.

సి.వి.ఎన్. రాజు ఆదిలాబాద్ మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-3) నుంచి రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ సెక్రటరీగా బదిలీ అయ్యారు. జి.రాజు క్యాతనపల్లి నుంచి ఆదిలాబాద్ మున్సిపాల్ కమిషనర్‌గా, ముసాబ్ అహ్మద్ నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి హుజూరాబాద్ మున్సిపల్ కమిషనర్?గా, బి.శ్రీనివాస్ ఆలేరు నుంచి హుజూర్ నగర్ మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ అయ్యారు. బి.శరత్ చంద్ర ప్రమోషన్?పై నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్?గా వెళ్లనున్నారు. బదిలీ అయిన అధికారులు వెంటనే తమకు కేటాయించిన కొత్త ప్రాంతాల్లో బాధ్యతలు స్వీకరించాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

# ఏపీకి పెట్టుబడుల ప్రవాహం

చర్చించారు. తొలి దశలోనే దాదాపు రూ. 60 వేల కోట్ల భారీ పెట్టుబడితో ఈ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తున్నారు. పరిశ్రమ ఏర్పాటుకు సంబంధించి వివిధ దశల్లో ఉన్న అనుమతులు, భూసేకరణ వంటి అంశాలపై లక్ష్మీ మిట్టల్ సమక్షంలోనే సీఎం చంద్రబాబు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఫిబ్రవరి 15వ తేదీలోగా అన్ని అనుమతులు పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అనంతరం స్టీల్ ప్లాంట్ కు శంకుస్థాపన చేయాలని నిర్ణయించారు.ప్రభుత్వ పరంగా ఎలాంటి జాప్యం ఉండదని, అవసరమైతే ఢిల్లీ వెళ్లి కేంద్రం నుంచి అనుమతులు సాధించాలని మంత్రులకు సీఎం సూచించారు. ప్లాంట్ పురోగతిని మంత్రి లోకేశ్ నిరంతరం పర్యవేక్షిస్తున్నారని ఆదిత్య మిట్టల్ ఈ సందర్భంగా ప్రశంసించారు.

### ఏపీలో పర్యాటకానికి పెద్దపీట

ప్రముఖ హాస్పిటాలిటీ సంస్థ 'తమారా లీజర్' సీఈవో సృష్టి శిబులాల్ తో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించారు. పర్యాటక రంగ ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా కల్పించామని, పెట్టుబడులకు ఏపీ ఇప్పుడు పూర్తిగా సిద్ధంగా ఉందని ("ఏపీ ఈజ్ అన్ లాక్") తెలిపారు.

పోలవరం నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలోనూ, కోనసీమ, గండికోట, అరకు, లంబసింగి వంటి ప్రాంతాల్లోనూ అద్భుతమైన టూరిజం కేంద్రాలను అభివృద్ధి చేయవచ్చని సూచించారు. రాష్ట్రంలోని ప్రతీ పర్యాటక ప్రాంతానికి రోడ్లు, విమానాశ్రయాల కనెక్టివిటీ ఉందని, హోటల్ రంగానికి తమ ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తుందని హామీ ఇచ్చారు. పర్యాటకం ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థ బలపడటంతో పాటు, ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని సీఎం వివరించారు.

### ఎకో-టూరిజం, హోమ్ స్టే లపై తమారా ఆసక్తి

ముఖ్యమంత్రి ప్రతిపాదనలపై తమారా లీజర్ సంస్థ సానుకూలంగా స్పందించింది. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో పర్యావరణ హితమైన 'ఎకో-టూరిజం' పార్కులు ఏర్పాటు చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

విశాఖపట్నం సహా ఇతర ప్రాంతాల్లో 'హోమ్ స్టే' ప్రాజెక్టులు చేపట్టేందుకు కూడా సిద్ధంగా ఉన్నట్టు వెల్లడించారు. 'కమ్యూనిటీ ఫస్ట్' అనే నినాదంతో గిరిజన యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి, వారిని కూడా ఈ ప్రాజెక్టులలో భాగస్వాములను చేస్తామని సీఎంకు వివరించారు. సరైన ప్రతిపాదనలతో వస్తే పూర్తి సహకారం అందిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.

### ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లో నైపుణ్యాభివృద్ధి

టెక్నాలజీ రంగంలోనూ ఏపీని అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో కాలిబో ఏఐ అకాడెమీ వ్యవస్థాపకులు రాజ్ వట్టికూటి, సీఈవో స్కాట్ శాండ్స్ఫెర్ తో సీఎం చర్చలు జరిపారు. ఇప్పటికే వట్టికూటి ఫౌండేషన్ భాగస్వామ్యంతో అమరావతిలో ఏఐ అకాడెమీ ద్వారా యువతకు శిక్షణ ఇస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని ఇతర విశ్వవిద్యాలయాలకు కూడా విస్తరించి, మరింత మంది యువతకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లో నైపుణ్య శిక్షణ ఇవ్వాలని సీఎం ప్రతిపాదించారు. విశాఖపట్నం మధురవాడలోని ఐటీ సెజ్ లో ఒక 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలని కాలిబో సంస్థను చంద్రబాబు ఆహ్వానించారు.

# ఒకడు సంచులు మోసేటోడు... ఇంకొకడు చెప్పులు మోసేటోడు

బుధవారం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ ఆధ్వర్యంలో కేటీఆర్ సమక్షంలో ఆదిలాబాద్ జిల్లా జెడ్పీ వైస్ ఛైర్మన్ రాజిరెడ్డి,ఆయన అనుచరులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆహ్వానించారు. ఒక్కో మంత్రి ఒక్కో దేశం పారిపోయాడని అన్నారు. ఈ స్కాం బయటపడగానే మంత్రులు కోమటి రెడ్డి,మల్లు భట్టి విక్రమార్క ఒకరిని మించి ఒకరు నటించారని, అయితే వారీ మాటల మోసాలు స్కాంను దాచి ఉంచలేవని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పుకొచ్చారు.

### కొత్త నిబంధనల పేరుతో సింగరేణిని దోచుకుంటున్న కాంగ్రెస్

కాంగ్రెస్ పాలనలో స్కీములు మాయమై స్కాములు మాత్రమే మిగిలాయని ముఖ్యంగా సింగరేణి స్కామ్ తెలంగాణ ప్రజల విశ్వాసానికి తూట్లు పొడుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ దోపిడీపై సిట్టింగ్ జడ్జితో స్వతంత్ర విచారణ జరిపించాలని నిజాలు బయటకు రావాల్సిందేనని డిమాండ్ చేశారు. సింగరేణి విషయంలో కాంగ్రెస్ భారీ స్కామ్ బయటపడిందని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ పాలనలో నష్టాల్లో ఉన్న సింగరేణిని లాభాల్లోకి తీసుకొచ్చామని కార్మికులకు ఇచ్చిన 10 హామీల్లో 9 హామీలు అమలు చేశామని కేటీఆర్ గుర్తుచేశారు. కానీ కాంగ్రెస్ వచ్చాక కొత్త నిబంధనల పేరుతో సింగరేణిని దోచుకుంటోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణిలో 'సైట్ విజిట్ సర్టిఫికేట్' అనే కొత్త నిబంధన తీసుకువచ్చి టెండర్లను కట్టడి చేసిందని విమర్శించారు. గతంలో దేశంలో ఎక్కడున్న కాంట్రాక్టర్ అయినా ఈ-టెండర్ ద్వారా పోటీ పడే అవకాశం ఉండగా ఇప్పుడు తప్పనిసరిగా సైట్‌కు వచ్చి సర్టిఫికేట్ తీసుకోవాల్సిందేనని చెప్పి అవినీతికి తలుపులు తెరిచారని ఆరోపించారు. దీని ద్వారా ఎవరు టెండర్ వేయాలి, ఎవరు వేయకూడదో ముందే నిర్ణయించే వ్యవస్థ ఏర్పడిందని కేటీఆర్ అన్నారు.

### సీఎం మంత్రుల మధ్యవిభేదాలతో బయటపడ్డ స్కాం

సింగరేణి స్కాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బంధువుల పాత్ర సైతం ఉంది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. మొదటి పెద్ద కాంట్రాక్ట్ ముఖ్యమంత్రి బామ్మర్ది సఅజన్ రెడ్డి కంపెనీకే దక్కిందని రూ.250 కోట్ల కాంట్రాక్ట్ అందుకున్నారని ఆరోపించారు. గతంలో మైనస్‌లో పోయే టెండర్లు ఇప్పుడు వేల కోట్ల విలువైన డీల్స్‌గా మారాయని, ఒక్కో టెండర్‌ను వాటాలు వేసుకుని మరీ పంచుకున్నారని కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ స్కామ్ కాంగ్రెస్ నేతలే వాటాల కోసం పరస్పరం కొట్టుకోవడం వల్లే బయటకొచ్చిందని తెలిపారు. ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్ వాటాల విషయంలో సీఎం, డిప్యూటీ సీఎం, మరో మంత్రి మధ్య విభేదాలు బయటపడ్డాయని, ఒకరిపై ఒకరు మీడియా ద్వారా ఆరోపణలు చేసుకున్నారని ఆరోపించారు.ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ నేత హరీశ్ రావు ప్రశ్నించగానే ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్‌కు దిగిందని చెప్పుకొచ్చారు. సింగరేణి స్కామ్‌పై సమాధానం చెప్పాల్సిన బదులు, ఫోన్ ట్యాపింగ్ అంటూ పాత సీరియల్‌లా కేసులు లాగుతున్నారని కేటీఆర్ విమర్శించారు.ఈ మొత్తం వ్యవహారానికి రాజకీయ బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దొంగలు దొరికితే పోలీసులే పట్టుకుంటారని, లుచ్చా పనులు చేస్తే లుచ్చాగాడనే అంటారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రిగా పని చేయకుండా డ్రామాలు చేయడం మానుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు.

### కేసీఆర్ దిక్కే తెలంగాణ చూస్తోంది

'కేసీఆర్ పాలనలో అప్పులు తెచ్చినా ఉచిత విద్యుత్, భీమా, రైతుబంధు, ప్రతి ఇంటికి నీళ్లు, రోడ్లు, పవర్ ప్లాంట్లు, భవనాలు, పాఠశాలలు నిర్మించి రాష్ట్ర సంపదను పెంచారు'అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పాలన చేయడం చేతకాక, హామీలు అమలు చేయక, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోయి, అనేక సంక్షేమ పథకాలు రద్దయ్యాయని విమర్శించారు. కేసీఆర్ దిక్కే తెలంగాణ చూస్తోంది అన్న భావన ప్రజల్లో బలపడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.

### కాంగ్రెస్ హామీలన్నీ అబద్దాలే

మరోవైపు చెన్నూరులో వివేక్ మంత్రి అయ్యాక పరిశ్రమ పెట్టి 40-45 వేల మందికి ఉద్యోగాలు ఇస్తానని చెప్పారని, కానీ మూడేళ్లు గడిచినా 400 మందికైనా ఉద్యోగాలు ఇవ్వలేరని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ హామీలన్నీ అబద్ధాలని, తులం బంగారం, స్కూటీలు, డబుల్ పెన్షన్లు, రైతులకు 15 వేల రూపాయలు వంటి వాగ్దానాలు కేవలం కలర్‌ఫుల్ ప్రచారమేనని ఎద్దేవా చేశారు. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అంటూ ప్రజలను మోసం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు.

### కాంగ్రెస్,బీజేపీ రెండూ ఢిల్లీ పార్టీలే

ఇంకోవైపు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కార్డు చూపించి ఇచ్చిన హామీలన్నీ నేడు గాలిలో కలిసిపోయాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రెండేళ్లు గడిచినా ఆ 'గ్యారెంటీ కార్డు' ఎక్కడ పెట్టుకోవాలో కూడా తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.12,500 కోట్లకు చేరి కాలేజీలు మూతపడే స్థితి వచ్చిందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ గద్దెనెక్కాక పాలన చేయలేక ఢిల్లీ చుట్టూ తిరగడమే పనిగా పెట్టుకుందని విమర్శించారు. ముఖ్యమంత్రి ఇప్పటివరకు 62 సార్లు ఢిల్లీకి వెళ్లారని..అది తెలంగాణ ప్రజల కోసమా లేక పదవులు కాపాడుకోవడానికా లేక సంచులు మోసేందుకు అని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీ రెండూ ఢిల్లీ పార్టీల్లేనని, ఒకటి సంచులు మోసే పార్టీ, ఇంకొకటి చెప్పులు మోసే పార్టీ అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# రాష్ట్రం ముందుకొస్తే.. కేంద్రం పరిశీలిస్తుంది

ప్రక్రియపై బీఆరచవతీతీచస్ నేత హరీష్ రావు చేసిన ఆరోపణలు, సీబీఐ విచారణ డిమాండ్?పై కిషన్ రెడ్డి స్పందించారు. సీబీఐ విచారణకు కేంద్రం పూర్తి సుముఖంగా ఉందన్నారు. అయితే, సింగరేణిలో 51 శాతం వాటా కలిగిన రాష్ట్ర ప్రభుత్వం నుంచి అధికారికంగా ప్రతిపాదన రావాలని ఆయన స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే, గత ప్రభుత్వంలో జరిగిన తాడిచర్ల అక్రమాలు , ప్రస్తుత నైని బ్లాక్ వివాదాలపై విచారణ కోరుతూ కేంద్రానికి లేఖ రాయాలని సవాల్ విసిరారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి విజ్ఞప్తి వస్తే మరుక్షణమే సీబీఐ రంగంలోకి దిగుతుందని ఆయన హామీ ఇచ్చారు. అవసరం అయితే సింగరేణి నిర్వహణకు స్వాధీనం చేసుకునేందుకు కూడా కేంద్రం సిద్ధంగా ఉన్నారు. సింగరేణిలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సైట్ విజిట్ సర్టిఫికేట్ నిబంధన కొత్త అక్రమాలకు దారితీస్తోందన్న ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై సమగ్ర విచారణ అవసరమని కిషన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. అటు బీఆరచవతీతీచస్, ఇటు కాంగ్రెస్ రెండు పార్టీలు కూడా సింగరేణిని అవినీతికి అడ్డాగా మార్చాయని, ఒకరి తప్పులను మరొకరు దాస్తూ డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. కేవలం నైని బ్లాక్ మాత్రమే కాకుండా, గత 12 ఏళ్లుగా సింగరేణిలో జరిగిన ప్రతి పాలసీ నిర్ణయం, టెండర్ల కేటాయింపుపై స్వతంత్ర విచారణ జరగాలని ఆయన డిమాండ్ చేశారు. మంత్రుల వద్ద వాటాల విషయంలో తేడాలు రావడంతోనే విషయం బయటకు వచ్చిందన్నారు. తెలంగాణ ప్రజల ఆస్తి అయిన సింగరేణిని కాపాడుకోవడం తమ బాధ్యతని, కేంద్రం తన వాటా మేరకు సంస్థ ప్రయోజనాల కోసం కట్టుబడి ఉందన్న కిషన్ రెడ్డి.. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తన వాటాను సద్వినియోగం చేసుకొని పారదర్శకతకు సహకరించాలని కోరారు. రాష్ట్రం చెల్లించాల్సిన రూ. 30 వేల కోట్ల బకాయిల వల్ల సంస్థ ఆర్థికంగా చితికిపోతోందని, ఇప్పటికైనా రాజకీయం మానేసి వాస్తవాలను బయటపెట్టాలని సూచించారు. తాజా కిషన్ రెడ్డి వ్యాఖ్యలతో సింగరేణి వివాదం ఇప్పుడు కేంద్రం మరియు రాష్ట్రం మధ్య ఒక పెద్ద పొలిటికల్ యుద్ధానికి దారితీసేలా కనిపిస్తోంది.

# ఏఐ ప్రయోజనాలు అందరికీ సమానంగా దక్కాలి

కృత్రిమ మేధ (ఏఐ) ద్వారా కలిగే ప్రయోజనాలు అందరికీ సమానంగా దక్కాలని మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల అభిప్రాయపడ్డారు. 'విద్య లేదంటే ప్రభుత్వ విధానాల ద్వారా కావచ్చు.. ప్రతి ఒక్కరి జీవన విధానాన్ని మెరుగుపర్చడమే కృత్రిమ మేధ లక్ష్యంగా ఉండాల'ని ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూఈఎఫ్) వార్షిక సదస్సులో నాదెళ్ల పేర్కొన్నారు. ఏఐపై చర్చంతా సాంకేతిక కంపెనీల కేంద్రంగానే జరిగితే.. అది గాలిబుడగ లాగా అవుతుందని అన్నారు. కీలక ఔషధాలను మార్కెట్లోకి తేవడంలో, క్లినికల్ ట్రయల్స్‌ను వేగవంతం చేయడంలో ఫార్మా కంపెనీలకు కృత్రిమ మేధ ఎలా ఉపయోగపడుతుందో చూడాలన్నారు. రోజువారీ జీవితాన్ని ఏఐ ఏ విధంగా మెరుగుపరుస్తుందో పరిశీలించాల్సిన అవసరం ఉందని నాదెళ్ల వివరించారు. కేవలం వినియోగాన్ని పెంచడం పైనే కాకుండా.. ఏఐ ఆధారిత ఆర్థిక వృద్ధిపైనా దృష్టి పెట్టాలని సూచించారు. ఉత్పాదకతను పెంచడంలో, పని విధానాల్లో మార్పులు తేవడంలో ఏఐ, ఇతర అధునాతన సాంకేతికతలు ఎలా ఉపయోగపడుతున్నాయో ఆయన వివరించారు. ప్రజలు, సమాజం, దేశాలు, పరిశ్రమలకు కొంతైనా ప్రయోజనం కలిగేలా మనం ఏఐను వాడుతున్నామా? లేదా? అనే విషయాన్ని గమనిస్తూ ఉండాలని తెలిపారు.

# తన టీవీ వ్యాపారాన్ని చైనా కంపెనీకి అప్పగించిన సోనీ

ప్రముఖ ఎలక్ట్రానిక్స్ దిగ్గజం సోనీ సంచలన నిర్ణయం తీసుకుంది. తన ప్రఖ్యాత హోమ్ ఎంటర్‌టైన్‌మెంట్ వ్యాపారాన్ని చైనాకు చెందిన టీసీఎల్ ఎలక్ట్రానిక్స్ హోల్డింగ్స్ లిమిటెడ్‌కు అప్పగించనున్నట్లు మంగళవారం ప్రకటించింది.ఇందులో భాగంగా సోనీ బ్రావియా టీవీ బ్రాండ్‌తో సహా, తన హోమ్ ఎంటర్‌టైన్‌మెంట్ విభాగంలో 51 శాతం మెజారిటీ వాటాను టీసీఎల్‌కు విక్రయించనుంది.ఈ ఒప్పందం ప్రకారం, ఇరు కంపెనీలు కలిసి ఒక జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేయనున్నాయి. ఇది 2027 ఏప్రిల్ నుంచి కార్యకలాపాలు ప్రారంభించే అవకాశం ఉంది. భవిష్యత్తులో టీవీలు సోనీ, బ్రావియా బ్రాండింగ్‌తోనే మార్కెట్లోకి వస్తాయి. అయితే, వాటిలో ఉపయోగించే డిస్‌ప్లే టెక్నాలజీ మాత్రం టీసీఎల్‌కు చెందినదిగా ఉంటుంది. తక్కువ లాభదాయకత ఉన్న టెలివిజన్ తయారీ రంగం నుంచి వైదొలగడంలో భాగంగానే జపాన్ కంపెనీ అయిన సోనీ ఈ నిర్ణయం తీసుకుంది.ఈ ఏర్పాటు ద్వారా తయారీ ఖర్చులు, నష్టాలను తగ్గించుకుంటూనే, ప్రపంచవ్యాప్తంగా తమ బ్రాండ్‌కు ఉన్న గుర్తింపును నిలుపుకోవచ్చని సోనీ భావిస్తోంది. ప్లేస్టేషన్ వ్యాపారంతో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన సోనీ, కొంతకాలంగా సంప్రదాయ ఎలక్ట్రానిక్స్ నుంచి అధిక లాభాలు వచ్చే విభాగాలపై దృష్టి సారిస్తోంది.మరోవైపు, చైనాకు చెందిన అతిపెద్ద ఎలక్ట్రానిక్స్ సంస్థల్లో ఒకటైన టీసీఎల్, ఇటీవలి కాలంలో ప్రపంచ మార్కెట్లో వేగంగా విస్తరిస్తోంది. ఇప్పటికే అమెరికాలో బడ్జెట్ టీవీ బ్రాండ్‌గా ఎదిగిన ఈ సంస్థ, బ్లాక్‌బెర్రీ, ఆల్కాటెల్ వంటి బ్రాండ్లను కూడా లైసెన్స్ కింద నడుపుతోంది. ఈ ఒప్పందం ద్వారా సోనీ బ్రాండ్ ఇమేజ్‌ను ఉపయోగించుకుని ప్రీమియం టీవీ సెగ్మెంట్‌లో తమ స్థానాన్ని బలోపేతం చేసుకోవాలని టీసీఎల్ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం ద్వారా వినియోగదారులకు మరింత మెరుగైన అనుభూతిని అందిస్తామని సోనీ, టీసీఎల్ ప్రతినిధులు తెలిపారు.

# ఒక ఛార్జింగ్‌తో 543 కి.మీ. ప్రయాణం




తమ తొలి బ్యాటరీ విద్యుత్ ఎస్‌యూవీ 'అర్బన్ క్రూయిజర్ ఎబెల్లా'ను టయోటా కిర్లోస్కర్ మోటార్ (టీకేఎం) మంగళవారం

ఆవిష్కరించింది. జపాన్‌కు చెందిన టయోటా మోటార్ కార్పొరేషన్, కిర్లోస్కర్ గ్రూప్ సంయుక్త సంస్థే టయోటా కిర్లోస్కర్ మోటార్. జపాన్‌కే చెందిన సుజుకీ, టయోటా సంస్థల మధ్య ఉన్న అంతర్జాతీయ భాగస్వామ్యం నేపథ్యంలో, అర్బన్ క్రూయిజర్ ఎబెల్లాను టీకేఎంకు సుజుకీ మోటార్ గుజరాత్ సరఫరా చేస్తుంది. ఈ ఎస్‌యూవీకి 49 - 61 కిలోవాట్ అవర్ బ్యాటరీలు అమర్చినందున, ఒకసారి ఛార్జ్ చేస్తే 543 కి.మీ.ల వరకు ప్రయాణించవచ్చని టీకేఎం డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ తడషి అసజుమా తెలిపారు. 8 ఏళ్ల బ్యాటరీ వారంటీతో పాటు బ్యాటరీ-యాజ్-ఏ-సర్వీస్ పద్ధతిలోనూ ఈ కారు లభిస్తుంది. రూ.25,000 తో బుకింగ్ చేసుకోవచ్చని, ఫిబ్రవరి నుంచి డెలివరీ చేయవచ్చని సమాచారం. 5 మోటోటోన్, 4 డ్యుయల్ టోన్ రంగుల్లో లభిస్తుంది. ఈ వాహన ధరలు రూ.20.79- 24.49 లక్షల శ్రేణిలో ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే ఇ-విటారా పేరుతో ఈ వాహనాన్ని మారుతీ సుజుకీ ఇండియా (ఎంఎస్ఐ) విడుదల చేసింది. ఇ-విటారా, అర్బన్ క్రూయిజర్ ఎబెల్లా మోడళ్లు దాదాపుగా ఒకే రకంగా ఉంటాయని.. వాహన ముందు భాగం మాత్రం వేరుగా, సెగ్మెంటెడ్ ఎల్ఈడీ డీఆర్ఎల్‌తో ఉన్న హెడ్‌ల్యాంపులు, భిన్నమైన బంపర్ ఎబెల్లాకు అమర్చినట్లు టీకేఎం తెలిపింది.

# ఎస్సీ డివిజన్ లపై హైకోర్టులో వేసిన పిటీషన్ ను వెనక్కి తీసుకోవాలి

**- ఎస్సీ సంఘాల ఐక్యవేదిక డిమాండ్**
**బీజేపీ రాజకీయ వైఖరి సిగ్గుచేటు**
**-పులి జైపాల్, దిష్టిబొమ్మ దగ్ధం.**




ఎస్సీలు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపికి తగిన గుణపాటం చెప్పాలి – మల్యాల గోవర్ధన్ నిజామాబాద్(ప్రశ్న న్యూస్) ఎస్సీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు, ప్రెస్ క్లబ్ నుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లి ఎన్టీఆర్ చౌరస్తాలో బిజెపి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సీ సంఘాల ఐక్యవేదిక నాయకులు పులి జైపాల్, మల్యాల గోవర్ధన్, బంగారు సాయిలు, షేక్ హుస్సేన్, మల్లని శివ మాదిగ తదితరులు మాట్లాడుతూ ఎస్సీల పట్ల బిజెపి వైఖరి మరో మారు బయటపడిందని అన్నారు, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కేవలం ఎస్సీ డివిజన్ లు 39, 40, 44 లలో రిజర్వేషన్లను సవాలు చేస్తూ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతన్కర్ లక్ష్మీనారాయణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడం పట్ల దళితుల పట్ల బిజెపి వైఖరి మరో మారు బయటపడిందని అన్నారు, 60 డివిజన్ లలో రిజర్వేషన్లపై పిటిషన్ వేయాల్సిన వారు, వారి రాజకీయ లబ్ధి కోసం కేవలం ఎస్సీ డివిజన్ల పై వేసి ఎస్సీలను రాజకీయ బలి పశువులుగా చేస్తున్నారని అన్నారు, ఎస్సీల జోలికి వస్తే బిజెపి కి తగిన గుణపాఠం చెబుతామని అన్నారు, నిజామాబాద్ నగరంలోని ఎస్సీల పట్ల వ్యవహరిస్తున్న తీరును పసిగట్టి బిజెపి అభ్యర్థులను రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఓడించాలని వారిని ఓడించడమే మన ఐక్యతకు నిదర్శనం అని పిలుపునిచ్చారు, ఈ వైఖరికి నిరసనగా రాబోయే కాలంలో మరిన్ని ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు మల్లని శివ, మహిళా నాయకులు బంటు జ్యోతి, మాల మహానాడు నాయకులు వినయ్, దండు చంద్రశేఖర్, నీలగిరి రాజు, చందు, చంద్రకాంత్, రాజయ్య, భీమ్ ఆర్మీ అధ్యక్షులు అజయ్, జమాతే ఇస్లామీ హింద్ నాయకులు హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్




నిజామాబాద్(ప్రశ్న న్యూస్) జిల్లా కేంద్రంలోని అర్సపల్లి లో గల ఏ.వీ ఎంటర్ ప్రైజెస్ కంప్యూటర్ బేస్డ్ ఎగ్జామినేషన్ సెంటర్ లో కొనసాగుతున్న జేఈఈ మెయిన్స్ పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు గురించి ఆరా తీశారు. 175 మంది విద్యార్థులకు గాను ఉదయం సెషన్ పరీక్షకు 173 మంది, మధ్యాహ్నం సెషన్ పరీక్షకు 171 మంది హాజరయ్యారని కేంద్రం నిర్వాహకులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. సీ.సీ కెమెరా నిఘా నడుమ నిబంధనలకు అనుగుణంగానే పరీక్ష నిర్వహిస్తున్నారా... సరిపడా పోలీసు బందోబస్తు ఉందా అని పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో తాగునీటి వసతి, జెనరేటర్ ఇత్యాది వసతులు అందుబాటులో ఉన్నాయా అని గమనించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు. కలెక్టర్ వెంట పరీక్ష కేంద్రం అబ్జర్వర్ శ్రీకాంత్, సెంటర్ ఇంచార్జి జావీద్, నార్త్ తహసీల్దార్ విజయ్ కాంత్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్స్

**ప్రైవేట్ ఇంటర్ జూనియర్ కళాశాలల యాజమాన్యలపై చర్యలు చేపట్టాలి**
**పి డి ఎస్ యూ నిజామాబాద్ నగర కమిటీ**




నిజామాబాద్(ప్రశ్న న్యూస్) ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిజామాబాద్ నగరంలో ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న ప్రైవేట్ ఇంటర్ జూనియర్ కళాశాలల యాజమాన్యలపై చర్యలు చేపట్టాలనీ పి డి ఎస్ యూ నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలో జిల్లా ఇంటర్ విద్యా శాఖ అధికారి ( డీఐఈఓ) కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యూ నిజామాబాద్ నగర అధ్యక్ష కార్యదర్శులు సిర్రం పవన్ కుమార్,డి సాయి కిరణ్ లు మాట్లాడుతూ నిజామాబాద్ నగరంలో ఇంటర్ ప్రవేట్ జూనియర్ కళాశాలలలో వచ్చే విద్యా సంవత్సరనికి వసంత పంచమి పేరుతో (2026- 27) కి సంబంధించిన అడ్మిషన్లను ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్నారని, విద్యార్థులను వారి తల్లిదండ్రులను రాయితీల పేరుతో అడ్మిషన్స్ చేపడుతూ విద్యార్థులను మోసం చేస్తున్నారని , విచ్చల విడిగా లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారని, ఫీజులను కట్టడి చేయడానికి ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని, ఇంటర్ లో మాస్ కాపీయింగ్ ను అరికట్టాలని డిమాండ్ చేశారు, ఇంటర్ విద్యాశాఖ అధికారులు ముందస్తు అడ్మిషన్లను నివారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నాయకులు మనోజ్,వివేక్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# మంథని చరిత్రను రూపుమాపే ప్రయత్నం చేస్తున్న దుద్దిళ్ల శ్రీధర్...

- సొంత కుటుంబపేరు కోసం కోట్ల నిధులు వృధా చేస్తుండు
- చరిత్రను కాపాడాలంటూ మేధావులకు లేఖలు రాస్తున్నా
- నిలదీయకపోతే మంథని మూలాలను మట్టిలో కలిపేస్తడు
- రూపురేఖలుమార్చి తండ్రి పేరు పెట్టాలని కుట్ర చేస్తుండు
- అన్యాయాలను అక్రమాలను నిలదీయకపోతే చరిత్ర క్షమించదు
- తమ హాయాంలో ఇబ్బందుల్లేకుండా అభివృద్ది చేశాం
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



మంథని ( ప్రశ్న న్యూస్) మన పూర్వీకులు పొందుపర్చిన మంథని పట్టణాన్ని ద్వంసం చేసి చరిత్రను రూపుమాపేందుకు మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్? శ్రీకారం చుట్టారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పేర్కొన్నారు. బుధవారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ తాత ముత్తాతల కాలం నుంచి మంథనికి ఒక చరిత్ర ఉందని ఆ రోజుల్లోనే ఏది ఎక్కడ ఉండాలో ఆలోచన చేసి పొందుపర్చిండ్లని తెలిపారు. మంథని పట్టణ పరిధి అబాదీ స్థలంలో ఉందని పరిధి దాటితేనే రెవెన్యూ స్థలం మొదలవుతుందన్నారు. ఆనాడు టౌన్ మున్సిపాలిటిగా ఉన్న సమయంలో చైర్మన్‌గా సువర్ణ చంటయ్య, ప్రభాకర్?రెడ్డి, ఎమ్మెల్యేగా గులుకోట శ్రీరాములు ఉండేవారని, అలాంటి గ్రామాన్ని పూర్తిగా అస్తవ్యస్తం చేసే విధంగా మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ తన సొంత కుటుంబం పేరు కోసం ఆయన తండ్రి పేరు పెట్టుకోవడానికి వందల కోట్లను వృధా చేస్తూ మంథని చరిత్రను మట్టిలో కలుపే ప్రయత్నం ప్రారంభించారని అన్నారు. అయితే ఎమ్మెల్యే ప్రయత్నాలను, కుట్రలను అరికట్టాల్సిన బాధ్యత ఈ మట్టిలో పుట్టిన ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈనాడు మున్సిపాలిటీని తీసేసి పక్కకు కడుతాండ్లని, ప్రస్తుతం మున్సిపాలిటి కార్యాలయానికి వెళ్లకుండా అన్నీ ఆన్‌లైన్‌లోనే చేసుకుంటున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. చరిత్ర ఉన్న మున్సిపాలిటీని అక్కడి నుంచి తొలగించడం, సివిల్ ఆస్పత్రిని చెరువులో నిర్మించడం, జడ్జిల క్వాటర్లనుకూలగొట్టడం,ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్‌ను ఎక్కడో నిర్మించడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. మంథనిలో ఉన్న మా చరిత్రను చెడిపేసి దుద్దిళ్ల కుటుంబ చరిత్రను రాసుకోవడానికి ఇవ్వాల చరిత్ర కల మంథనిని రూపుమాపుతున్నాడని ఆయన విమర్శించారు. ఈ విషయంలో పట్టణంలో ఉన్న మేధావులకు లెటర్లు రాస్తున్నట్లు ఆయన చెప్పారు. నూతనంగా రింగ్‌రోడ్ నిర్మాణం చేపట్టి దానికి శ్రీపాద రింగ్‌రోడ్ అనిపేరు పెట్టిండ్లని, దానితో ఎవరికి అవసరం ఉంటదో ఎవరికి ప్రయోజనం చేకూర్చుతుందో అర్థం చేసుకోవాలన్నారు. ఇప్పటికే ఆర్టీసీ బస్సు ఉచితంతో వ్యాపారాలు క్షీణించి పోయి వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న క్రమంలో ఈ రింగ్‌రోడ్‌తో ఇంకా ప్రమాదం ఉంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. మంథని ప్రజలు, సీనియర్ సిటిజన్లు నోరు మెదక పోతే మంథని చరిత్రను మట్టిలోకలుపతారని, ఎంతసేపు తన తండ్రి పేరు పెట్టుకోవాలని ఆలోచన చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ తండ్రికి ఒక చరిత్ర లేదని, ఒక ఊరును పొందుపర్చలేదు... ట్యాంక్ కట్టలేదు ఆకలి తీర్చడానికి ఇండస్ట్రీ ప్యాక్టరీ కంపెనీ పెట్టలేదు అయినా వాళ్ల తండ్రి పేరు మాకు ఎందుకు ఆపాదించే ప్రయత్నం చేస్తున్నడో అర్థం కావడం లేదన్నారు. తాను మంథనిలో ఉన్న మేధావులు, సీనియర్ సిటిజన్‌లైన గంగాధర్ సార్, సీనియర్ న్యాయవాది సువర్ణ చంద్రశేఖర్, నాటి టౌన్ మున్సిపాలిటి చైర్మన్ మాదాటి ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు కొండపాక సత్య ప్రకాశ్ అడ్వకేట్ ప్రభాకర్‌రెడ్డి, గంగాశంకర్, వార్డు మెంబర్‌గా పని చేసిన అట్టెం మల్లయ్య, తాటి బుచ్చయ్య, రిటైర్డ్ అధికారి కుక్కడపు రామయ్య, పత్రికారంగంలో సీనియర్ పాత్రికేయులు కొమురోజు మారుతి, సీనియర్ న్యాయవాది అవధానుల రమేష్‌బాబు, లైన్‌గడ్డలో ఉన్న రిటైర్డ్ ఉద్యోగి బాబాయ్, వార్డు మెంబర్‌గా పని చేసిన పినగాని రాజమల్లుకు స్వయంగా తమ నాయకులు కలిసి లేఖలు అందిస్తారని తెలిపారు. మంథని చరిత్ర గురించి దుద్దిళ్ల శ్రీధర్‌ను నిలదీయకపోతే మన మూలాలు తీసిపారేస్తూ వందల కోట్లు వృధా చేస్తూ స్థలాలను వృధా చేస్తాడన్నారు. తాజాగా ఆర్అండ్‌బీ, ఐబీ కార్యాలయాలు లేకుండా చేసిండన్నారు. ఆనాడు తమ హాయాంలోమంథని అభివృద్దిలో ఎవరికి ఇబ్బంది పెట్టలేదని, రింగ్‌రోడ్డు నిర్మాణంలోఒక్క ఇల్లు పోకుండా నిర్మించామన్నారు. గ్రౌండ్‌ను తీర్చిదిద్దామని, ఇంటర్నేషనల్ స్థాయిలో చేయాలనే ఆలోచనతో ప్లాట్ ఫాంలు తయారు చేశామన్నారు. బర్రెకుంటను తీసేసి స్టేడియం చేయాలని ఆనాడు ఇదే ఎమ్మెల్యే చూస్తే బర్రెకుంట కాదని అంబేద్కర్ నగర్ కుంట అని దానిని అభివృద్ది చేసేందుకు బన్నెచెరువుకు లింక్ చేసి నీళ్లను తీసుకువచ్చినట్లు తెలిపారు. కూచిరాజ్‌పల్లి గొల్లగూడెం బోయిన్‌పేటను అభివృద్ది చేయాలని చూశామన్నారు. ఇప్పుడు మంథని గ్రామ రూపురేఖలు లేకుండా పట్టణాన్ని ద్వసం చేయాలని చూస్తున్నాడని, 80ఏండ్ల పైబడి ప్రజాజీవితంలో ఉద్యోగ రంగంలో పని చేసి అనుభవం ఉన్న వాళ్లు స్పందించాలన్నారు. మనం నోరు విప్పకపోతే మంథని పేరును దుద్దిళ్ల శ్రీపాద పేరు పెట్టే ప్రమాదం ఉందని, అన్యాయాలను అక్రమాలను నిలదీయకపోతే చరిత్ర క్షమించదని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# అన్ని విధాలు పకడ్బందీగా మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిజామాబాద్ (ప్రశ్న న్యూస్) జిల్లాలోని నిజామాబాద్ నగర పాలక సంస్థతో పాటు బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు త్వరలో షెడ్యూల్ విడుదల కానున్న నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణీ కుముదిని బుధవారం నిజామాబాద్, ఖమ్మం, వరంగల్, కామారెడ్డి తదితర జిల్లాల కలెక్టర్లలతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉన్నామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ దృష్టికి తెచ్చారు. జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల పరిధిలో మొత్తం 729 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. వీటి వివరాలను ఇప్పటికే టీ.పోల్ లో నమోదు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాల విషయమై వచ్చిన అభ్యంతరాలను నిశితంగా పరిశీలిస్తూ పరిష్కరించడం జరిగిందన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమిస్తూ, వారికి శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. బ్యాలెట్ బాక్సులు, ఇతర సామాగ్రి అందుబాటులో ఉందని, షెడ్యూల్ విడుదలైన వెంటనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా నిఘాను ఉంచేందుకు వీలుగా ఎస్.ఎస్.టీ, ఎఫ్.ఎస్.టీ టీంలను నియమిస్తున్నామని అన్నారు. బ్యాలెట్ బాక్సులు, సామాగ్రి, బ్యాలెట్ పేపర్ల ప్రింటింగ్ కు అవసరమైన ఏర్పాట్లు, నామినేషన్ స్వీకరణ కేంద్రాలలో తగిన సదుపాయాలు ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, జోనల్ అధికారులను నియమించేలా ఇప్పటికే సిబ్బందిని గుర్తించడం జరిగిందన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ ల కోసం అవసరమైన ఏర్పాట్లు చేశామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ దృష్టికి తెచ్చారు. కాగా, ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా ఎన్నికలను సాఫీగా నిర్వహించేలా



చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణీ కుముదిని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో నిజామాబాద్ నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, బోధన్ మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటమా.?

- నాజరీన్ పాఠశాల ముందు పేరెంట్స్ ఆందోళన
- ఒకరిపై ఒకరు పోలీసు స్టేషన్లో ఫిర్యాదులు
- రెండు వర్గాల మధ్య నలుగుతున్న విద్యార్థులు
- బీబీసీ దారిలోనే నాజరీన్ గ్రామర్ స్కూల్
- అంటూ పేరెంట్స్ ఆరోపణ






మేడ్చల్ (ప్రశ్న న్యూస్) నాజరీన్ గ్రామర్ స్కూల్ విద్యార్థులతో చెలగాటమాడుతుందని ఆ పాఠశాల పేరెంట్స్ ఆరోపించారు. నాజరీన్ గ్రామర్ పాఠశాలలో బుధవారం చోటు చేసుకున్న హై డ్రామా వల్ల గురువారం ఆ పాఠశాలకు సెలవుగా ప్రకటించారు. దీంతో చిర్రెత్తిన పాఠశాల పేరెంట్స్ పాఠశాల ముందు ఆందోళనకు దిగారు. పదోతరగతి పరీక్షలు ఇంకా నెల రోజులు ఉందనగా ఇలా పాఠశాల యాజమాన్యం ఒకరిపై ఒకరు గొడవలు పెట్టుకుంటూ పాఠశాలకు సెలవును ప్రకటించడం ఏమిటి ప్రశ్నించారు. పదో తరగతి పరీక్షలు దగ్గర పడుతుండగా విద్యార్థులను గాలికి వదిలేసి పాఠశాలకు సెలవును ప్రకటించడం వల్ల మధ్యలో మా పిల్లలు నష్టపోయే అవకాశం ఉందని ఆరోపించారు. ఇలా గొడవలు పెట్టు కోవడం వల్లనే భారత్ బైబిల్ కళాశాల మూతపడిందని, ఇదే దారిలో నాజరీన్ పాఠశాల పేరెంట్స్ ఆరోపించారు. పాఠశాల యాజమాన్యం మధ్యలో ఏమైనా గొడవలు ఉంటే మీరు మీరు చూసుకోవాలే తప్ప ఇలా మధ్యలో విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయొద్దని వాపోయారు. ఈ గొడవల ప్రభావం పదవ తరగతి పరీక్షలో పడితే బాధ్యులు ఎవరు అంటూ అశోక్ రవీందర్ నాగరాజు అనే పేరెంట్స్ ప్రశ్నించారు.

### బోర్డు సభ్యులపై పోలీస్ స్టేషన్లో కేసులు

బోర్డు సభ్యులు ప్రస్తుత ప్రధానోపాధ్యాయురాలు షీలా ను ఆ పదవి నుండి తొలగించడంతో ఆమె బోర్డు సభ్యులపై ఫిర్యాదు చేశారు.

ఎలాంటి సమాచారం లేకుండా దౌర్జన్యంగా తనను ఆ పదవి నుండి తొలగించారు అంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇలా ఒకరిపై ఒకరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదులు చేసుకోవడం వల్ల మధ్యలో విద్యార్థులు నలిగిపోతున్నారు. పాఠశాలలో నిరంతరం గొడవల వల్ల విద్యా బోధనపై ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు దృష్టి సారించలేకపోతున్నారు. దీనివల్ల రాబోయే టెన్త్ పరీక్షల్లో విద్యార్థులకు అన్యాయం జరిగే అవకాశం ఉందని ఆ విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

## ముందు మంచినీటి సమస్యను పరిష్కరించండి

**బీజేపీ రాష్ట్ర నేత పాతూరి సుధాకర్ రెడ్డి**



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) మేడ్చల్ లో ప్రజలు మంచినీటిని ఎద్దడిని ఎదుర్కొంటున్న కాంగ్రెస్ నేతలకు కనిపించడం లేదా అంటూ బిజెపి రాష్ట్ర నాయకులు పాతూరి సుధాకర్ రెడ్డి ప్రశ్నించారు. ఘనాపూర్ లోని మిషన్ భగీరథ పంపు హౌస్ నుండి విడుదల అయ్యే నీటి నుంచి 70 శాతం కొత విధిస్తున్న కాంగ్రెస్ నేతలకు చీమకుట్టినట్టు లేదని విమర్శించారు. ఒకపక్క మేడ్చల్ లో మంచినీటి కటకట ఎదుర్కొంటుంటే మరోపక్క ఓట్లను అడ్డుపెట్టుకొని అభివృద్ధి కార్యక్రమాలు అంటూ డ్రామాలు ఆడుతున్నారంటూ దుయ్యబడ్డారు. రాబోయే వేసవిలో నేటి సమస్య విపరీతంగా ఉండే అవకాశం ఉందని, ఈ విషయంలో కాంగ్రెస్ నాయకులు స్పందించి ఘనపూర్ పంప్ హౌస్ నుండి పూర్తిస్థాయిలో నీటి సరఫరా అయ్యేలా కాంగ్రెస్ నేతలు చూడాలని కోరారు. నీటికటకట లేకుండా, పూర్తిస్థాయిలో నీటి సరఫరానుపునరుద్ధ రించాల్సిన బాధ్యత సంబంధిత కాంగ్రెస్ నేతల పైనే ఉందని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు స్పందించని వృక్షంలో బిజెపి ప్రజా ఉద్యమం నిర్వహిస్తుందని పాతూరు సుధాకర్ రెడ్డి తెలిపారు.

## మాడపాటి జీవితమే ఆంధ్ర ఉద్యమ చరిత్ర

మాడపాటి హనుమంతరావు ఒక వ్యక్తి కాదు. ఒక మహాసంస్థ. ఆయన జీవిత చరిత్రమే తెలంగాణ ఆంధ్రోద్యమ చరిత్ర. అందుకే ఆంధ్ర పితామహుడని పేరుపొందిన ప్రజానాయకుడు ఆయన. నాటి నిజాం రాజ్యంలోని తెలుగు వారిలో జాగృతిని కలిగించి, సామాజిక, సాంస్కృ తిక రాజకీయ వికాసానికై నిరంతర కృషిచేసిన ప్రముఖుడు, బహు భాషా పండితుడు మాడ పాటి. తెలంగాణలో చైతన్యాన్ని తెచ్చిన తొలి తెలుగు నాయకునిగా ఆయన సుపరిచితుడు. ఆయన ఒక విజ్ఞాన సర్వస్వము. ఆయన బ్రిటీష్, నిజాం రాజ్యాల సరిహద్దు లలో ఉన్న ఎర్రుపాలెం వాస్తవ్యుడు కనుక నిజాం ఆంధ్రులందరిలో ముందు మేల్కొన్నాడు. తన దేశీయుల్ని మేల్కొలిపినాడు. 1904లో హనుమకొండలో శ్రీరాజరాజ నరేంద్ర ఆంధ్రభాషా నిలయంలో సన్నని జాలుగా బయలుదేరిన ఆయన ఆంధ్రోద్యమం గోల్కొండ పత్రికలో పరిపుష్టినందుకుని, ఆంధ్ర మహా సభలలో వాహినిగా ప్రవహించింది. హనుమంతరావు 20వ శతాబ్ది తొలిదశకంలో హైదరాబాద్ రాజ్యంలోని తెలుగు ప్రాంతాల్లో (నేటి తెలంగాణ) ఆంధ్రోద్యమం వ్యాప్తి చేసేందుకు కృషిచేశారు. న్యాయవాద వృత్తిని చేపట్టిన మాడపాటి, విజయవంతమైన లాయరుగా పేరుపొందారు. తీరిక సమయాలన్నిటా ఆంధ్రోద్యమానికి, తెలంగాణాలో గ్రంథాలయాల అభి వృద్ధికి కేటాయించేవారు. ఆంధ్ర జన సంఘం, ఆంధ్ర మహాసభ వంటి ప్రజాసంఘాల స్థాపనలోనూ, వాటి నిర్వహణలోనూ కీలకపాత్ర వహించారు. 1885 జనవరి 22 (తారణ సంవత్సర మాఖ శుద్ధ షష్ఠి)న కృష్ణా జిల్లా, నందిగామ తాలూకా పొక్కునూరులో వెంకట ప్పయ్య, వెంకట సుబ్బమ్మ దంపతు లకు జన్మించారు. వీరు ఆరువేల నియోగి బ్రాహ్మణులు. ఆయన తండ్రి గ్రామాధికారిగా పనిచేసేవారు. ఐదు సంవత్సరాల వయసులోనే తండ్రి చనిపోగా, సూర్యాపేటలో ఉద్యోగం చేస్తున్న మేనమామ దగ్గర పెరిగారు. హన్మకొండలోని ఉన్నత పాఠశాలలో చేరి మద్రాసు యూని వర్సిటీ మెట్రిక్యులేషన్ పరీక్ష ఉత్తీర్ణులు అయినారు. వరంగల్ జిల్లా విద్యాశాఖాధికారి కార్యాల యంలో నెలకు 40 రూపాయల వేతనంపై మీర్‌మున్షీ (హెడ్‌క్లర్క్) ఉద్యోగంలో చేశారు. ఎనిమిది సంవత్సరాలు ఆ ఉద్యోగంలో ఉండి హైదరాబాద్ కొచ్చి 'లా' పరీక్ష పూర్తిచేసి ప్రాక్టీసు పెట్టారు. వకాలత్ విడిచి పెట్టేనాటికి ఆయనకు నెలకు ఆరువందల ఆదాయం వచ్చేది. పంతులు సేవ రాజకీయ పార్టీల ద్వారా జరగ లేదు. నిర్మాణా త్మకమైన సంస్థలద్వారా జరిగింది. ఒకానొక పరాభవాగ్నిలోంచి పుట్టింది నిజాం ఆంధ్రోద్యమం. 1921 సంవత్సరం నవంబరు 12వ తేది వివేక వర్ధనీ ఉన్నత పాఠశాలలో హైదరాబాద్ హిందూ సంస్కార సభ జరుగగా, ఆ సభలో అనేక మంది ఇంగ్లీషు, ఉర్దూ, మరాఠీ భాషలలో మాట్లాడుతున్నారు. ఆంధ్ర ప్రతినిధులు మాడపాటి హనుమంతరావు, ఆలంపల్లి వెంకటరామారావు, ఇద్దరూ హైకోర్టు న్యాయవాదులు. మహారాష్ట్ర బాహుళ్యమైన సభలో తెలుగులో మాట్లాడినారు. సభలోని వారు విసుక్కున్నారు. నిరసన ప్రకటిం చారు. అల్లరి చేసారు. తమ వీపులు సభావేదిక వైపు తిప్పి వినమన్నారు. ఈ దుశ్చర్య, అవమానం ఆంధ్రులు భరించలేక పోయారు. ఆ రాత్రికి రాత్రే టేకుమల రంగారావు ఇంట్లో సమావేశమై కర్తవ్యం ఆలోచిం చారు. ఆంధ్రుల అభిమాన సంరక్షణ కోసం, ఆంధ్రుల వ్యక్తిత్వ నిరూపణ కోసం ఒక సంఘం స్థాపించు కోవాలని నిర్ణయించు కున్నారు. ఆ సంఘం పేరు నిజాం రాష్ట్ర ఆంధ్ర జన సంఘం. అధ్యక్షుడు రావు బహదూర్ సామల వెంకటరెడ్డి, కార్యదర్శి మాడపాటి హనుమంత రావు. తరువాత మహారాష్ట్ర కన్నడ పరిషత్తులు కూడా ఏర్పాడ్డా యి. నాటి వరకు ఏ ఉద్యమమైనా నగరానికే పరిమితమై ఉండేది. ఆంధ్రులుగా గ్రామ సీమలకు వెళ్లారు. ఆంధ్రులలో ఐకమత్యం, చైతన్యం, విద్య, స్త్రీల వికాసం మొదలైన వాటికి కారకులయ్యారు. తాము మేల్కొని ఇతరులను మేల్కొలి పారు. ఆంధ్రసంఘం పెద్ద ఆశయాలతో బయల్దేరింది. గ్రామీణుల విజ్ఞానం వృద్ధి చేసి, వాళ్ళ కళ్ళు తెరిపించడానికి గ్రంథాలయాలు, రైతుల ఇక్కట్లు పోగొట్టడానికి రైతు సంఘాలు, వ్యాపార పరిస్థితులు బాగు పరచ డానికి వర్తక సంఘాలను స్థాపిం చింది. పటేల్– పట్వారీల జులంతో, భూస్వాముల వెట్టి చాకిరితో, అధికారుల దౌర్జన్యంతో బాధపడుతున్న నిర్భాగ్యపు ప్రజల శ్రేయస్సుకోసం పనిచేసింది. ఆంధ్ర జన సంఘం నాయకులు జిల్లాలు తిరిగి కర్తవ్య ప్రబోధం చేశారు. మాడపాటి గ్రంథాలయోద్యమం లోనూ చెప్పుకోదగ్గ కృషి సాగిం చారు. ఆయన తనకు సన్మానం ద్వారా లభించిన సొమ్మును కూడా గ్రంథాలయాల అభివృద్ధికే అంద జేశారు. హైదరాబాద్ లోని శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయం, హనుమకొండలోని రాజరాజ నరేంద్ర ఆంధ్ర గ్రంథాలయం కూడా ఆయన అభివృద్ధి చేసినవే. వీటిలో శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయం నిజాం పాలిత తెలుగు ప్రాంతంలోని తొలి తెలుగు గ్రంథాలయంగా చారిత్రిక ప్రశస్తి పొందింది. ఆ రోజుల్లో గ్రంథాలయాలు నడ పడం అంత సులభమైన పనికాదు. నాటి ప్రభుత్వ దృష్టిలో గ్రంథాలయా లంటే విప్లవ కేంద్రాలే. అయినా పాలకులతో ఉత్తరాల ద్వారా అను మతులు పొందారు. 4వ ఆంధ్ర మహాసభ కరీంనగర్ జిల్లా సిరి సిల్లలో 1935 సంవత్సరం జనవరి 26, 27, 28 తేదీలలో జరిగింది. గద్దె నెక్కించడమేకానీ తాను ఎక్కే స్వభావం హనుమంతరావులో లేదు. సభ్యులు పట్టుపట్టాక, పంతులు అధ్యక్ష పీఠం వహించక తప్పలేదు. అప్పుడే అక్కడే జరిగిన మహిళా సభకు పంతులు అర్ధాంగి అధ్యక్షత వహించారు. భర్త, మరొక వైపు భార్య ఒకేసారి ఒక స్థలంలో జంటగా సాగుతున్న ఆంధ్ర మహా సభకు, ఆంధ్ర మహిళా సభకు అధ్యక్షత వహించడం అపూర్వం, అపురూపం. మాడపాటి షష్ఠి పూర్తి ఉత్సవం 1946 ఫిబ్రవరిలో రెడ్డి హాస్టల్ ఆవరణలో మహావైభ వోపేతంగా జరిగింది. దీనికి రాజ్ బహదూర్ వెంకట్రామి రెడ్డి ఆహ్వాన సంఘాధ్యక్షులు కొండా వెంకటరంగా రెడ్డి కార్యదర్శి. ఇందులో పంతులు కు తులాభారం జరుపగా, సంబంధి త రూ.6400 డబ్బును ఆయన మహిళా కళాశాలకు విరాళంగా ఇచ్చారు. హనుంతరావు బాలికల కోసం నారాయణ గూడలో స్థాపించి న పాఠశాల ఆయన స్మారక కళాశాలగా నడుస్తున్నది. బూర్గుల ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పంతులు ఉస్మానియా కు శాశ్వత సెనెటు సభ్యులుగా నియమితులైనారు.తరువాత నాలుగేళ్ళు సిండికేటు సభ్యులుగా ఉన్నారు. భారత దేశములో ప్రప్రథమ బాలికల పాఠశాలలో ఒకటైన మాడపాటి హనుమంత రావు బాలికోన్నత పాఠశాల హైదరాబాదులో నారాయణగూడలో స్థాపించాడు. బాలికల కోసం ఆయన ఎన్నో పాఠశాలలను నెలకొల్పారు. ఆయన విద్యా రంగానికి చేసిన సేవలను పురస్క రించుకొని ఉస్మానియా విశ్వ విద్యాలయం 1956లో డాక్టరేటు బిరుదు నిచ్చి సత్కరించింది. 1955లో కేంద్ర ప్రభుత్వం 'పద్మ భూషణ' బిరుదు ప్రసాదించింది. ఆ బిరుదు పొందిన తెలుగు వారిలో ఆయనే ప్రథములు. అనారోగ్య కారణాలతో ఢిల్లీ వెళ్ళలేక పోగా, మరుసటి సంవత్సరం రాష్ట్రపతి డా.బాబు రాజేంద్రప్రసాద్ హైదరా బాద్ విచ్చేసినప్పుడు బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో స్వహస్తాలతో మాడపాటికి 'పద్మ భూషణ్' బహూకరించారు. మాడపాటి మంచి కవి, రచయిత. మొత్తం పదమూడు కథలు రాశారు. వీటిలో హృదయశల్యం, రాణీసారందా, ముసలిదాని ఉసురు, నేనే, అగ్ని గుండం, నాడు నీ పంతం, నేడు నా పంతం, ఆత్మార్పణం, తప్పు, ఎవరికి, విధి ప్రేరణం అనే కథలు 'మల్లికాగుచ్ఛం' పేరుతో 1911 లో పుస్తక రూపం దాల్చాయి. మాడ పాటికి రచయితగా శాశ్వత కీర్తిని అందించిన గ్రంథం 'తెలంగాణ ఆంధ్రోద్యమం'. రాష్ట్రానికి స్వాతంత్ర్యం లభించిన తరువాత 1951లో హైదరాబాద్ నగర పాలక సంఘానికి పంతులుగ తొలి మేయరుగా ఎన్నికయ్యారు. ఆ పదవికి మూడు సార్లు ఎన్నికవుతూ వచ్చారు. ఆంధ్రప్రదేశ్ విధాన పరిషత్ అధ్యక్షునిగా ఆయన ఆరేళ్ళు పదవిలో ఉండి, ఉన్నత ఆదర్శాలతో సభ్యులందరికి మన్ననలు పొందారు. మాడపాటి దూరదృష్టి, స్వార్ధ రాహిత్యం, క్రమశిక్షణ, నిర్వహణలో దక్షత వంటివి కలిగిన వ్యక్తి. అందరినీ కలుపుకు పోయే లక్షణం, ఉద్వేగం లేని స్వభావం వల్ల ఆయన అజాత శత్రువుగా నిలిచారు. రాజకీయాల్లో ఆయన మితవాది, అయినా ఆయన రాజకీయాదర్శాలను వ్యతిరేకించే కమ్యూనిస్టులు కూడా ఎంతగానో గౌరవించేవారు. శాసన మండలి అధ్యక్ష పదవీ విరమణ అనంతరం విశ్రాంతి జీవితా న్ని గడుపుతూ 1970 నవంబరు 11వ తేదీన తమ 86వ ఏటా మరణించారు.

# క్షేమంగా వెళ్ళండి..క్షేమంగా రండి

### ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలి అంటూ మేడ్చల్ ట్రాఫిక్ సిఐ మధుసూదన్ సూచన






మేడ్చల్( ప్రశ్న న్యూస్) ట్రాఫిక్ రూల్స్ పాటించి క్షేమంగా వెళ్లి క్షేమంగా రావాలి అంటూ మేడ్చల్ ట్రాఫిక్ సిఐ మధుసూదన్ సూచించారు. జాతీయ రోడ్డు మాసోత్సవాలను పురస్కరించుకొని మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించారు. ముఖ్యంగా రోడ్డు దాటుతున్న పాదచార్లకు గౌరవం ఇవ్వాలని, స్పీడ్ తగ్గించి వారిని రోడ్డు దాటే వరకు వేచి చూడాలని సూచించారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్లను ధరించాలని, వాహనం నడిపే వారితో పాటు వెనుక కూర్చున్న వ్యక్తి కూడా విధిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. కారులో వెళ్లేవారు కూడా కారులో ఎంతమంది ఉన్నా అంతమంది విధిగా సీటు బెల్టు పెట్టుకోవాలని సూచించారు. మద్యం సేవించి ఎట్టి పరిస్థితుల్లో వాహనాలను నడపవద్దని, ముఖ్యంగా సెల్ ఫోన్ మాట్లాడుకుంటూ వాహనాలను నడపవద్దని సూచించారు. ద్విచక్ర వాహనంపై ముగ్గురి ప్రయాణం ప్రమాదకరమని, జరగరానిది ఏదైనా జరుగుతే కుటుంబం మొత్తం బాధ పడుతుందని తెలిపారు. స్పీడ్ గా వాహనాలను నడపవద్దని దీనివల్లే ప్రమాదాలు జరుగుతున్నాయి అంటూ సూచించారు. ట్రాఫిక్ రూల్స్ ను క్షేమంగా వెళ్లి క్షేమంగా రావాలి అంటూ పేర్కొన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు.

**కానిస్టేబుల్ పాడిన పాటకు విశేష స్పందన**

ట్రాఫిక్ అవగాహనపై ట్రాఫిక్ కానిస్టేబుల్ బ్రహ్మం పాడిన పాట కు విశేష స్పందన లభించింది . ట్రాఫిక్ రూల్స్ పాటించాలంటూ పాట రూపంలో అవగాహన కల్పిస్తూ పాడిన పాటకు మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎసచవతీచ పరశురాములు పాల్గొన్నారు.

# ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఇష్టారాజ్యంగా గ్రానైట్ క్వారీల వ్యవహారం

- సమయ పాలన పాటించని గ్రానైట్ లారీలు
- భయాందోళనలో ప్రజలు
- నిబంధనలు ఉల్లంఘన
- పట్టించుకోని సంబంధిత శాఖ శాఖాధికారులు
- ప్రజల భద్రతపై నిర్లక్ష్యం - సీపీఎం ఆగ్రహం



బోయినిపల్లి ( ప్రశ్న న్యూస్) ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో క్వారీ గ్రానైట్, బండ లారీలు సమయపాలన లేకుండా రోడ్లపై దూసుకుపోతూ ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారాయి. భారీ బండ లోడుతో లారీలు నివాస ప్రాంతాలు, ప్రధాన రహదారుల గుండా తిరగడంతో ప్రజలు నిత్యం భయంతో జీవించాల్సిన పరిస్థితి నెలకొంది.నియమ నిబంధనల ప్రకారం గ్రానైట్ లారీలు రాత్రి 9 గంటల నుంచి ఉదయం 7 గంటల వరకే రోడ్లపై నడిచే విధంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం, మైనింగ్ శాఖ, సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సీపీఎం పార్టీ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్ మాట్లాడుతూ ప్రధాన రోడ్లపై, జనావాసాల మధ్యగా బండలోడుతో లారీలు వెళ్లడం వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనన్న భయాందోళనలో ప్రజలు ఉన్నారని పేర్కొన్నారు. లారీల నుంచి ఎగిసిపడుతున్న దుమ్ము, ధూళి కారణంగా చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్వారీ యజమానుల అక్రమాలకు అధికారులు అండగా నిలుస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, ఇప్పటికైనా అధికారులు మేల్కొని చర్యలు తీసుకోకపోతే ప్రజా ఉద్యమాలకు దిగక తప్పదని హెచ్చరించారు. గ్రానైట్ లారీలకు ఖచ్చితమైన సమయపాలన అమలు చేయాలని, ఓవర్లోడ్ లారీలపై కఠిన చర్యలు తీసుకోవాలని, నివాస ప్రాంతాల్లో లారీల సంచారాన్ని పూర్తిగా నిషేధించాలని శ్రీధర్ ప్రజల పక్షాన డిమాండ్ చేశారు.

# ప్రజలు అందరూ కూడా రోడ్డు భద్రత నియమాలు పాటించాలీ

## -నిజామాబాద్ ఇంచార్జీ మంత్రి సీతక్క






నిజామాబాద్(ప్రశ్న న్యూస్) భీంగల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన"ఏరైవ్ ఎలైవ్" కార్యక్రమంలో భాగంగా జాగిత్యాల్ ఆ రోడ్ నుండి బడా భీమ్గల్ రోడ్ వరకు బైక్ ర్యాలీ లో నిజామాబాద్ ఇంచార్జీ మంత్రి సీతక్క పాల్గొన్నారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీ కి ముఖ్య అతిథిగా విచ్చేసి వాహనదారులు , ప్రజలు అందరూ కూడా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని , హెల్మెట్ సీటు బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని , డ్రంకన్ డ్రైవ్ , మైనర్ డ్రైవింగ్ , రాంగ్ రూట్ లో డ్రైవింగ్ లాంటి ఉల్లంఘనలు ప్రమాదాలకి కారణం అని , ట్రాఫిక్ రూల్స్ ఖచ్చితంగా పాటించి , రోడ్డు ప్రమాదాలను నివారించాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో బాల్కొండ కాంగ్రెస్ ఇంచార్జి సునీల్ కుమార్ రెడ్డి , సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి , ఆర్మూర్ ఏ.సి.పి వెంకటేశ్వర్ రెడ్డి , భీంగల్ సి.ఐ సత్య నారాయణ , ఎస్సైలు తిరుపతి , అనిల్ రెడ్డి , రాము మరియు పోలీస్ సిబ్బంది, వాహనదారులు దాదాపు 200 వరకు పాల్గొన్నారు.

# రాచరికపు పోకడలు.. ప్రచారపిచ్చితోనే సర్వేరాళ్లు,

**పాసు పుస్తకాలపై జగన్ తన బొమ్మలు వేయించుకున్నాడు : అనగాని**

**భూ సమసలను ప్రాధాన్యతక్రమంలో పరిష్కరిస్తున్నాం**

**2027 నాటికి రీసర్వే సమస్యలకు ముగింపు పలుకుతాం**




చిలకలూరిపేట(ప్రశ్న న్యూస్) రాచరికపు పోకడలతో పాటు తనలోని ప్రచారపిచ్చివల్లే జగన్ భూహద్దులు నిర్ణయించే సర్వే రాళ్లు, రైతుల పట్టాదార్ పాస్ పుస్తకాలపై తన బొమ్మలేసుకున్నాడని అనగాని తెలిపారు. తవ్వకాల్లోని పురావస్తు విశేషాల్లో రాజుల చరిత్ర బయటపడినట్టు.. భవిష్యత్ లో తన గురించి ముందు తరాలు చెప్పుకోవాలన్న కాంక్షతోనే జగన్ పిచ్చిచర్యలకు పాల్పడ్డాడన్నారు. రాష్ట్రంలోని భూ సమసలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తున్నామని, 2027 నాటికి భూముల రీసర్వే తప్పకుండా పూర్తిచేస్తామని ఆయన స్పష్టంచేశారుప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు నేతృత్వంలో చిలకలూరిపేటలో జరుగుతున్న జాతీయస్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బలప్రదర్శన పోటీల్లో భాగంగా నాలుగోరోజు సాయంత్రం పోటీలకు ప్రత్యేక అతిథులుగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, గిద్దలూరు యం ఎల్ ఎ ముత్తుముల అశోక్ రెడ్డి, పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ ముళ్లపూడి బాపిరాజులు విచ్చేశారు. ఈ సందర్భంగా వారిని సాదరంగా ఆహ్వానించి మాజీమంత్రి ప్రత్తిపాటి ఎడ్ల పందేల నిర్వాహకులు పత్తిపాటి ఫౌండేషన్ సభ్యులు అతిథులను ఘనంగా సన్మానించారు. సన్మానం అనంతరం అనగాని, ముత్తుముల, ముళ్లపూడి ఎడ్లపందేలకు విచ్చేసిన రైతులు ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. రాజకీయాలపై నాకున్నఆసక్తి గమనించి ప్రత్తిపాటి ప్రోత్సహించారు. ఆరుగాలం శ్రమించే రైతుల కష్టాన్ని మరిపించేవి ఇలాంటి ఎడ్ల పందేలేనని, అలాంటి పోటీల నిర్వహణకు పూనుకున్న ప్రత్తిపాటి పుల్లారావును మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్టు అనగాని తెలిపారు. తాను హైదరాబాద్ లో వ్యాపారం చేసేటప్పుడు పుల్లారావును కలిసి, రాజకీయాలపై నాకున్న ఆసక్తిని తెలియచేస్తే, ఆయన ఎంతగానో ప్రోత్సహించారని సత్యప్రసాద్ నాటి ఘటనను గుర్తుచేసుకున్నారు. పార్టీ జిల్లా అధ్యక్షులుగా 4 సార్లు, సుదీర్ఘకాలం ఎమ్మెల్యేగా, వ్యవసాయమంత్రిగా పనిచేసిన ఆయన అనుభవం తమకెంతో ఉపయోగపడిందన్నారు. ఒంగోలు గిత్తలు ప్రపంచవ్యాప్తంగా మంచి పేరుప్రఖ్యాతులు పొందాయని, ఆ జాతికి ఎదురులేదని, అలానే చిలకలూరిపేటలో ప్రత్తిపాటికి తిరుగులేదని అనగాని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటి ఫౌండేషన్ నిర్వాహకులు, కూటమి నాయకులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# చిత్తడి భూములను పరిరక్షించండి

**జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా**




నర్సరావుపేట (ప్రశ్న న్యూస్)జిల్లాలో చిత్తడిభూముల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో నిబంధనల ప్రకారం చిత్తడి భూముల పరోధిలోకి వచ్చే చెరువులు, జలాశయాలను గుర్తించి నమోదు చేయాలన్నారు. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషించే చిత్తడి భూములను పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.రెవెన్యూ, నీటి పారుదల శాఖ, గ్రామీణ నీటి సరఫరా, మత్స్య, వ్యవసాయ అనుబంధ శాఖల సహకారంతో ఇప్పటి వరకూ 442 నీటి సముదాయాలను గుర్తించడం జరిగిందన్నారు. వీటిలో చిత్తడి భూముల గుర్తింపు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.బుధవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్లోని ఎస్సార్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా చిత్తడి భూముల సంరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి కృష్ణప్రియ, ఆర్డీవోలు మధులత, రమణాకాంత్ రెడ్డి, మురళి కృష్ణ, డీఆర్డీవో పీడీ ఝాన్సీ రాణి తదితరులు పాల్గొన్నారు.

# కంది కొనుగోలు కేంద్రాలపై రైతులలో అవగాహన పెంచాలి

**-జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్**

**ముదిగుబ్బ మండలంలో కంది కొనుగోలు కేంద్రం ఆకస్మిక తనిఖీ**



ముదిగుబ్బ ( ప్రశ్న న్యూస్ )మండలంలోని రాళ్ల అనంతపురం గ్రామంలో ఏర్పాటు చేసిన కంది కొనుగోలు కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో ఎంతమంది రైతులు నమోదు చేసుకున్నారని, ఇప్పటివరకు ఎంత మేరకు కంది సేకరణ జరిగిందని కేంద్ర నిర్వహకులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మండలంలో ఎంత విస్తీర్ణంలో కంది పంట సాగు జరిగిందని వ్యవసాయ అధికారిని ప్రశ్నించారు. ముదిగుబ్బ మండలంలో ఇప్పటివరకు 7,561 ఎకరాలలో కంది పంట సాగు చేయగా, సరాసరి ఎకరాకు 4 క్వింటాళ్ల దిగుబడి వస్తోందని మండల వ్యవసాయ అధికారి వివరించారు.

అలాగే ఇప్పటివరకు 29 మంది రైతుల నుంచి 434 క్వింటాళ్ల కందులను కొనుగోలు కేంద్రంలో సేకరించినట్లు నిర్వాహకులు తెలిపారు.అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో రైతులకు కంది కొనుగోలు కేంద్రాలపై పూర్తి అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకుని తమ పంటకు గిట్టుబాటు ధర పొందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నారాయణస్వామి, మండల వ్యవసాయ అధికారి రవీంద్ర, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటాం: బండారి శ్రీవాణి

**రామంతపూర్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతన కాలమానం ఆవిష్కరణ**



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) రామంతాపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బుర్ర మహేందర్ ఆధ్వర్యంలో 2026 ఆంగ్ల కాలమానాన్ని ఆవిష్కరించడానికి ముఖ్య అతిథిగా రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారి శ్రీవాణి విచ్చేసి కాలమానాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, రామంతపూర్ డివిజన్లో పలు సమస్యల పై ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు తెలియజేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న మహేందర్ ముదిరాజ్ ను ఈ సందర్భంగా అభినందించారు. ప్రజా సమస్యను పరిష్కరించడంలో ప్రజలు తమ వంతు భాగస్వామ్యంగా ప్రజా సమస్యలపై స్పందించాలని సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ కౌన్సిలర్ హనుమంతరావు, సెన్సార్ బోర్డు మెంబర్ ముత్తినేని జగదీష్ ,జి. శ్రీకాంత్, బిఆరస్ పార్టీ నాయకులు గంధం నాగేశ్వరరావు, ఎర్రం శ్రీనివాస్, భాను ప్రకాష్ రెడ్డి, అనిల్, మల్లేష్ యాదవ్ జి.సురేష్, కే.లక్ష్మణ్, వి. సురేష్, హనుమంతరావు కెపి శాంతా, మురళీమోహన్ , తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కన్నీళ్లు వద్దు,జిహెచ్ఎంసి ముద్దు:ఎమ్మెల్యే శ్రీ గణేష్

**- కంటోన్మెంట్ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనమే ఏకైక మార్గం**

**- 2 వ రోజు రిలే నిరహార దీక్షలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ కాంగ్రెస్ శ్రేణులు**

**- విలీనం పై రిలే దీక్ష చేస్తున్న ఎమ్మెల్యే కి కంటోన్మెంట్ వాసులు మద్దతు**

**- మరోవైపు భాజపా,భారసా ఎమ్మెల్యే ప్రాణాలు మాదే భరోసా అంటున్నారు.?**



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న ప్రజల నోళ్లలో ఏ మాట విన్న "విలీనం" పై చర్చ.ఇప్పుడైనా అన్ని రాజకీయ పార్టీలు ఏకమై "మేర్జ్"ప్రక్రియను ముందుకు తీసుకుపోవాల్సిన్న బాధ్యత వారి పైన ఉందన్నారు.ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకోవడం మానేసి కేంద్రంతలలు వంచాల్సిన సమయం ఆసన్నమైందని స్థానికుల అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.ఈ నేపథ్యంలో నిన్న బుధవారం ఉదయం 10:37 నిమిషాలకు కార్ఖనలో ఉన్న "రిలే నిరాహారదీక్ష శిబిరానికి చేరుకుని దీక్ష ప్రారంభించారు ఎమ్మెల్యే శ్రీ గణేష్.కేంద్రం ప్రభుత్వ కబంద హస్తాల నుంచి కంటోన్మెంట్ ప్రాంతాన్ని విముక్తి కల్పించి,నామినేటెడ్ వ్యవస్థకు స్వస్తి పలికి,కేంద్రం లోని బిజేపీ ప్రభుత్వం వెంటనే సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు విలీన ప్రక్రియను ప్రారంభించాలనే డిమాండ్ తో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ మొన్నటి నుండి రిలే నిరహార దీక్ష ప్రారంభించారు.ఈ దీక్షకు నిన్న 2వ రోజు బుధవారం రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ ఛైర్మన్, టిపిసిసి అధికార ప్రతినిధి కల్వ సుజాత, ఐయన్టీయూసి రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్, ఎమ్మార్పీఎస్ నాయకులు,పలు సంఘాల నాయకులు, హైదరాబాద్, సికింద్రాబాద్, మేడ్చల్, సనత్ నగర్,కూకట్ పల్లి నుంచి వివిధ కాలనీ,బస్తీల పెద్దలు దీక్షా శిబిరానికి వచ్చి తమ సంఘీభావాన్ని తెలియజేశారు.వారందరికీ ఎమ్మెల్యే శ్రీగణేష్ నియోజకవర్గ ప్రజల పక్షాన ధన్యవాదాలు,కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ కంటోన్మెంట్ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనమే ఏకైక మార్గం అన్నారు.రక్షణ మంత్రిత్వ శాఖ బాధ్యతలు అప్పజెప్పి నామినేటెడ్ వ్యవస్థతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుంది.కాలం చెల్లిన చట్టాలతో కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం మాత్రం నామినేటెడ్ వ్యవస్థతో నయా రాచరిక వ్యవస్థను నడుపుతుంది.యంపీ ఈటెల రాజేందర్ ను హూజూరాబాద్ లో ప్రజలు తిరస్కరిస్తే (ఓడగొడితే) మల్కాజ్ గిరి ప్రజలు అక్కున చేర్చుకున్నారు. రాజకీయంగా పునర్జన్మ ను ఇచ్చి గెలిపించిన ప్రజలకు ఈటెల రాజేందర్ ఇచ్చే బహుమతి కంటోన్మెంట్ ప్రజల నెత్తిన పెడుతున్న నామినేటెడ్ వ్యవస్థేనా ఇప్పటికైనా యంపీ ఈటెల నామినేటెడ్ వ్యవస్థను రద్దు చేపించి ప్రజాస్వామ్యాన్ని కాపాడి విలీన ప్రక్రియను మొదలు పెట్టించాలి,లేకపోతే భవిష్యత్ పరిణామాలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి.కంటోన్మెంట్ ప్రజలు ఏం పాపం చేశారని బిజెపి ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించకుండా,స్థానిక ప్రజాపాలన లేకుండా ప్రజాస్వామ్యాన్ని పాతరేస్తుంది ?కంటోన్మెంట్ ప్రజలు విలీనం కోసం జరుగుతున్న ఈ పోరాటంలో స్వచ్ఛందంగా తరలి రావడం చూస్తుంటే ప్రజలు ఇన్నేళ్ళుగా ఎన్ని ఇబ్బందులకు గురి అవుతున్నారో అర్థం అవుతుంది.కేంద్ర ప్రభుత్వ అసమర్థ వల్ల,కంటోన్మెంట్ బోర్డు ఆంక్షల వల్ల మా కంటోన్మెంట్ ప్రాంతం ప్రజలు రెండవ తరగతి ప్రజలుగా జీవిస్తున్నారు.అలాగే అభివృద్ధిలో 30 ఏళ్ళు వెనుకబడ్డ విషయం అందరికి తెలిసిందే!రాబోయే కార్పొరేషన్ ఎన్నికల




లోపు మా కంటోన్మెంట్ ప్రాంతాన్ని రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.విలీనం చేయకపోతే కేంద్రం లోని బిజేపీ ప్రభుత్వం పై పోరాటానికి ఢిల్లీ వరకైనా స్థానిక ప్రజలు తండోపతండాలుగా తరలి వస్తాం.ఇంత మంది సంఘీభావం తెలుపుతున్నారంటే మా కంటోన్మెంట్ ప్రాంత వాసుల ఆకాంక్ష న్యాయమైనదని అందరూ నమ్మబట్టే నేను ఈరిలే నిరాహారదీక్ష భుజాలపై వేసుకుని ముందుకు సాగుతున్నట్లు ఆయన అన్నారు.అదిగాక సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డులో పర్మినెంట్ ఉద్యోగులుగా ఉన్న అధికారులు "232"మంది, మిగిలిన వారు వెయ్యిలల్లో విధులు నిర్వహిస్తున్నారు.అయితే ప్రస్తుతం బోర్డు అధికారుల వద్ద మాత్రం ఉద్యోగులకు గౌరవ వేతనం ఇచ్చే పరిస్థితిలో లేదని, వాస్తవానికి గతంలో ఖజానా ఖాళీ అవ్వడంతో కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ "గ్రాంట్ రూపాపంలో"11"కోట్లు ఇచ్చిన విషయం వాస్తవం కాదా అని ఎమ్మెల్యే శ్రీ గణేష్ ప్రశ్నించారు.అలాగే దయచేసి కేంద్రం పెద్దలు ఇప్పటికైనా కంటోన్మెంట్ ప్రజల సాధకబాధకాలు పరిగణనలోకి తీసుకుని న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముప్పిడి మధుకర్, బద్రీనాథ్ యాదవ్, సంతోష్ యాదవ్, రాజేష్ యాదవ్,మురళీ ముదిరాజ్,బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ ఖదీర్ వన్,వైస్ చైర్మన్ వేణు గోపాల్ రెడ్డి, చంద్రశేఖర్,భాస్కర్,రెపల్లే వేంకటేశ్వర్, టిఎమ్మార్పీఎస్ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా కన్వీనర్ ఇటుక గోపి,బచ్చన్‌రాజు,మురళీ తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడపడుచుల వివాహాలకు అండగా "కళ్యాణ లక్ష్మీ" పథకం

**- కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు : వన్నెల రమణారెడ్డి**

**- కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు : ల్యాగల దేవయ్య**

**-మాన్వాడ గ్రామ లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) చొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు వన్నెల రమణారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మాన్వాడ గ్రామానికి చెందిన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు ల్యాగల దేవయ్య,బోయినిపల్లి సర్పంచ్ నల్ల మోహన్ తో పాటుగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ, "కళ్యాణలక్ష్మీ పథకం పేద కుటుంబాల్లో పెళ్లిళ్ల భారాన్ని తగ్గిస్తూ ఆడబిడ్డల భవిష్యత్తుకు భరోసా కల్పిస్తోంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ కొనసాగిస్తాం" అని అన్నారు.అనంతరం ల్యాగల దేవయ్య మాట్లాడుతూ, "ఎస్సీ, బీసీ, పేద వర్గాల కుటుంబాలకు కళ్యాణ లక్ష్మీ పథకం పెద్ద అండగా నిలుస్తోంది. సంక్షేమం కాగితాలకే పరిమితం కాకుండా లబ్ధిదారుల చేతికి చేరేలా కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోంది" అని పేర్కొన్నారు.

# ప్రతి వాహనదారుడు స్వీయ రక్షణ కోసం హెల్మెట్ తప్పక ధరించాలి

**జిల్లాలో నో హెల్మెట్ - నో పెట్రోల్ పకడ్బందీగా అమలు**



సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) రోడ్డు ప్రమాదాల్లో ద్విచక్ర వాహనదారుల ప్రాణ నష్టాన్ని తగ్గించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా జిల్లాలో నో హెల్మెట్ – నో పెట్రోల్ నిబంధనను అమలు చేస్తున్నట్లు ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. ఈ నేపథ్యంలో పోలీస్ అధికారులు పెట్రోల్ బంక్ యజమానులు, సిబ్బందితో సమావేశాలు నిర్వహించి, హెల్మెట్ లేకుండా వచ్చిన ద్విచక్ర వాహనదారులకు పెట్రోల్ పోయావద్దని అవగాహన కల్పించి, ప్రతి పెట్రోల్ బంక్ వద్ద నో హెల్మెట్ – నో పెట్రోల్ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగింది.వాహనదారులు చేసే చిన్న చిన్న తప్పిదాల కారణంగా జరిగే రోడ్డు ప్రమాదాల కారణంగా వాహనదారులు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోందని,ముఖ్యంగా ప్రతి ద్విచక్ర వాహనదారుడు తన స్వీయ రక్షణతో పాటు తన కుటుంబ క్షేమం కోసం హెల్మెట్ తప్పక ధరించాలని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్–రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ప్రమాదాల నివారకు కృషి చేయాలని ఎస్పీ పిలుపునిచ్చారు.

# జనశక్తి పేరుతో బెదిరింపులకు గురిచేస్తు డబ్బులు వసూలు చేసే ముఠా సభ్యుడు అరెస్ట్, రిమాండ్

**ఒక కంట్రిమేడ్ పిస్టోల్, ఒక ఎక్స్ట్రా మ్యాక్జిన్, 08 రౌండ్లు స్వాధీనం**

**వివరాలు వెల్లడించిన సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి**




సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) జనశక్తి పేరుతో బెదిరింపులకు గురిచేస్తు డబ్బులు వసూలు చేసే ముఠా సభ్యుడు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. ఈ సందర్భంగా డిఎస్పీ నాగేంద్రచారి మాట్లాడుతూ జనశక్తి కార్యకలాపాల పేరుతో బెదిరింపులకు గురి చేస్తున్న నలుగురు నిందితులు తోకల శ్రీకాంత్, దాసరి తిరుపతి, వంజరి సురేందర్ ఏ విశ్వనాథ్ ఏ బాదం సూర్య ప్రకాష్ రెడ్డి, పయ్యావుల గోవర్ధన్ లను ఈ నెల 07 వ తేదీన అరెస్ట్ చేసి 9 ఎం ఎం పిస్టల్ స్వాధీనం చేసుకొని రిమాండ్ చేయడం జరిగింది. అట్టి కేసు దర్యాప్తులో భాగంగా నిజామాబాద్ జిల్లా ఆర్మూడ్ మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన సుధాపల్లి సుధాకర్, ముస్తాబద్ మండలం రామలక్ష్మణపల్లి గ్రామానికి చెందిన బోయిని దేవరాజు, నల్లగోండ జిల్లా ఉట్కూర్ శాలి గౌరారం మండలం చెందిన దుబ్బ మధు అను వారి పై నలుగురు నిందుతులతో సంబంధం పెట్టుకొని జనశక్తి పేరుతో డబ్బున్న వ్యక్తులను బెదిరింపుల గురి చేసి డబ్బులు వసూలు చేయడం, రియల్ ఎస్టేట్, భూమి వివాదంలో జోక్యం చేసుకొని వారిని బెదిరించడం ద్వారా డబ్బులు అధికంగా సంపాదించవచ్చని ప్లాన్ వేసుకోగా సూడపెలి సుధాకర్, బోయిని దేవరాజు ను ఈనెల 09 తేదీన అదుపులోకి తీసుకిని రిమాండ్ చేయడం జరిగిందని, దుబ్బా మధును ముస్తాబద్ మండలం రామలక్ష్మణపల్లి గ్రామంలో అదుపులోకి తీసుకొని అతని వద్ద ఒక కంట్రిమేడ్ పిస్టోల్, ఒక ఎక్స్ట్రా మ్యాక్జిన్, 08 రౌండ్లు స్వాధీనం చేసుకుని రిమాండ్ కి తరలించడం జరిగిందని డిఎస్పీ నాగేంద్రచారి తెలిపారు. ప్రజలను బెదిరించడం, అక్రమ కార్యకలాపాలకు పాల్పడడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈసందర్భంగా డిఎస్పీ హెచ్చరించారు. సిరిసిల్ల రూరల్ సి.ఐ మొగిలి, తంగలపల్లి ఎస్.ఐ ఉపేంద్రచారి, సిబ్బంది పాల్గొన్నారు.

# జీవ వైవిధ్య లక్ష్యంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్

**- బీఆరచవతీతీచస్ పార్టీ మండలాధ్యక్షులు**

**: కత్తెరపాక ఉమా కొండయ్య**

**- గ్రీన్ ఇండియా ఛాలెంజ్ - 2026 క్యాలెండర్ ఆవిష్కరణ**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సృష్టికర్త, మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలోని గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో భాగంగా, ఆయన కెమెరాలో స్వయంగా బంధించిన పక్షుల చిత్రాలతో రూపొందించిన 2026 క్యాలెండర్లను రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండల కేంద్రంలోని బీఆరచవతీతీచస్ పార్టీ కార్యాలయంలో బీఆరచవతీతీచస్ మండలాధ్యక్షులు కత్తెరపాక ఉమా కొండయ్య బుధవారం అధికారికంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ –"ప్రకృతి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత. పక్షులు, వృక్షజాలం, జీవ వైవిధ్యాన్ని కాపాడటమే గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ప్రధాన లక్ష్యం. యువత పర్యావరణ పరిరక్షణ ఉద్యమంలో భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్యతో పాటుగా మాజీ వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య, ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్, మాజీ సర్పంచ్ చిందం రమేష్,మండల నాయకులు ముద్దం రవి, కమల్ గౌడ్, భీమనాతుని రమేష్, కన్నం సాగర్, సుద్దాల రవీందర్, గురిజాల కోటి, జంగిటి సంజీవ్, తొంటి మధు, చెందు పర్శరాములు, తదితరులు పాల్గొన్నారు.

## "నో హెల్మెట్.. నో పెట్రోల్" అమలుకు పెట్రోల్ బంకుల నిర్వాహకుల సహకారం అవసరం

**- వేములవాడ రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ : చల్లా వెంకట్రాజం**




వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే ఆదేశాల మేరకు వేములవాడ రూరల్ మండలంలోని పెట్రోల్ బంక్?లలో "నో హెల్మెట్ – నో పెట్రోల్"విధానాన్ని అమలు చేస్తున్నట్లు వేములవాడ రూరల్ ఎసచవతీతీచ చల్లా వెంకట్రాజం తెలిపారు. రోడ్డు భద్రతా జాతీయ మాసోత్సవాల సందర్భంగా పెట్రోల్ బంక్ యజమానులకు అవగాహన కల్పించామని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం వల్లే రోడ్డు ప్రమాదాల్లో ప్రాణనష్టం అధికంగా జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. ప్రమాదాల కారణంగా కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని, వాహనదారులు క్రమశిక్షణతో నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను తగ్గించవచ్చని అన్నారు. సామాజిక బాధ్యతగా ప్రతి పెట్రోల్ బంక్ యజమాని "నో హెల్మెట్ – నో పెట్రోల్" విధానాన్ని కఠినంగా అమలు చేయాలని, వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి తమ ప్రాణభద్రతను కాపాడుకోవాలని ఎసచవతీతీచ వెంకట్రాజం విజ్ఞప్తి చేశారు.

## యువత క్రీడలల్లో రాణించాలి

**మ్యాచ్ ప్రైజ్ మనీ 30 వేలు అందించిన**



సర్పంచ్ నాయిని వెంకగౌడ్ ( గజినీ) మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) కొల్చారం యువత చెడు వ్యసనాల బారిన పడకుండా క్రీడలల్లో రాణించాలని సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ గజినీ అన్నారు. బుధవారం అప్పాజీపల్లి యువకులు తొలిసారి ప్రారంభించిన ప్రేమియర్ లీగ్ సీజన్ 1 లో విజేతలైన సన్ రైస్ టీమ్ కు మ్యాచ్ ప్రైజ్ మనీ 30,000 సర్పంచ్ నాయిని వెంకగౌడ్ ( గజినీ) అందజేశారు. ఉపసర్పంచ్ చెలం నర్సింలు 6 వేలు, కొంగోటి వీరేషం 6 వేలు,వార్డ్ సభ్యులు సదాల నర్సింలు మన అఫ్ ది మ్యాచ్ ప్రైజెస్, వార్డ్ మెంబెర్ మానేపల్లి సావిత్రి 5 వేలు అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకట్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలోని యువకులు తమ ప్రతిభను చాటి మండల జిల్లా స్థాయిలో క్రీడలల్లో పాల్గొని గ్రామానికి మంచి పేరు ప్రతిష్ట లు తీసుకురావాలన్నారు. యువకులకు తన సహాయ సహకారాలు ఎల్లపుడు ఉంటాయని సర్పంచ్ స్పష్టం చేశారు. ప్రభుత్వం క్రీడలకు సంబందించిన స్థలాన్ని గుర్తించిన చదును చేయడతో పాటు అవసరమైన క్రీడా సామాగ్రిని సమాకుర్చుతానని సర్పంచ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని అనునిత్యం దగ్గరుండి విజయవంతం చేసిన చింతల సురేందర్, ఏగొండ, సదాలరవి,దాది కృష్ణ. సదాల శీను లను అభినందించారు.

## పోతంశెట్టిపల్లి ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం




మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) కొల్చారం మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ ప్రధానోపాధ్యాయులుగా దుర్గ భవాని, ఆంగ్ల ఉపాధ్యాయురాలుగా ప్రణతి, గణిత ఉపాధ్యాయులుగా సిహెచ్ అర్చన, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులుగా సిహెచ్ శ్రీజ , తెలుగు ఉపాధ్యాయులుగా సిహెచ్ ప్రవంతి, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులుగా సౌమ్య, పాల్గొని చక్కగా ప్రతిభ కనబరిచారు చక్కగా పాఠాలు చెప్పిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు ఈ స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న మండల విద్యాధికారి ఉమారాణి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల యొక్క భవిష్యత్ పదవ తరగతితోనే మొదలవుతుందని వారు తెలిపారు అందువలన పదవ తరగతిలో బాగా చదివి ఇటు ఉపాధ్యాయులకు అటు తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి సుధాకర్ , వి సంగయ్య, పి శ్రీనివాస్, పి పోచయ్య, జె సునీత, టి సిద్ధరంలు, ఎల్ తులసి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరం.

**పెద్దపెల్లి జిల్లా తరపున మండల స్థాయి టాలెంట్ టెస్ట్.**



మంథని ( ప్రశ్న న్యూస్) పెద్దపెల్లి జిల్లా మంథని మండలం లోని బాలికల ఉన్నత పాఠశాల మంథని లో నిర్వహించడం జరిగింది దీనిలో విజేతలను మండల ప్రథమ ద్వితీయ తృతీయ మరియు రెసిడెన్షియల్ ప్రథమ ద్వితీయ తృతీయ విజేతలను ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని ఏడు ఉన్నత పాఠశాల, రెండు రెసిడెన్షియల్ పాఠశాలలనుండి విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలత , సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పోచయ్య బిరుదు మధు, భరత్ రెడ్డి, కొమరోజు శ్రీనివాస్, కృష్ణారెడ్డి, దొంతుల కుమార్, మంథని రమేష్ తదితరులు పాల్గొన్నారు

## వార్షిక పరీక్షల కోసం విద్యార్థులను సమర్థవంతంగా సిద్ధం చేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) రామాయంపేట పట్టణంలోనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాలుర లో టెన్త్ క్లాస్ ప్రత్యేక తరగతులను కలెక్టర్ పరిశీలించారు. వార్షిక పరీక్షల్లో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచే లక్ష్యంతో, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి, వారికి అదనపు తరగతులు నిర్వహించలని తెలిపారు. ప్రత్యేక తరగతుల నిర్వహణ వల్ల నాణ్యమైన విద్యను అందించడం ద్వారా మెరుగైన ఫలితాలు ఉంటాయన్నారు.

అనంతరం కలెక్టర్ ఉపాధ్యాయుల బోధన శైలిని పరిశీలిస్తూ విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. గణితం, సైన్స్, ఇంగ్లీష్ వంటి ముఖ్యమైన సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు పెట్టాలని ఆదేశించడం జరిగిందని అన్నారు.ప్రతి విద్యార్థి మంచి మార్కులు సాధించేలా ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలని సూచించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దుండ్రపల్లి సర్పంచ్ అంజయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి

**- ఎమ్మెల్యే సత్యం సానుకూల స్పందన**

**- దుండ్రపల్లి గ్రామ అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం**

**- చొప్పదండి ఎమ్మెల్యే : డాక్టర్ మేడిపల్లి సత్యం**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, దుండ్రపల్లి గ్రామంలో కురుమ యాదవ సంఘం భవనం స్లాబ్ నిర్మాణ దశలోనే నిలిచిపోవడంతో, భవనాన్ని పూర్తిచేయడానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని గ్రామ సర్పంచ్ జంగం అంజయ్య ఆధ్వర్యంలో బుధవారం చొప్పదండి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యంను కలిసి వినతిపత్రం అందజేశారు.అదే విధంగా గ్రామంలోని బీరప్ప దేవాలయానికి మూడు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సత్యం, కురుమ యాదవ సంఘం భవన నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయడంతో పాటు దేవాలయానికి విద్యుత్ సరఫరా కల్పించేందుకు తక్షణ చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. అక్కడికక్కడే సెస్ ఎండీకి ఫోన్ చేసి బీరప్ప దేవాలయానికి విద్యుత్ సరఫరా కల్పించాలని మౌఖిక ఆదేశాలు జారీ చేశారు.ఎమ్మెల్యేను కలిసిన వారిలో సర్పంచ్ జంగం అంజయ్యతో పాటు కురుమ సంఘం అధ్యక్షులు గుంటి అంజయ్య, చకబండి భూమిరెడ్డి, ఎండి బాబు, అనంతరెడ్డి, అనిల్, రవీందర్ రెడ్డి, పెద్ది అంజయ్య తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యంకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వేములవాడ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ నిధులు వినియోగం

**- బండి సంజయ్ ఎంపీ నిధులతో బోరు బావి పనులు**

**- వేములవాడ బీజేపీ పట్టణాధ్యక్షులు : రాపెల్లి శ్రీధర్**



వేములవాడ (ప్రశ్న న్యూస్) కేంద్రమంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ ఎంపీ నిధులతో బుధవారం వేములవాడ పట్టణంలోని మహాలక్ష్మి వీధి, రాజన్న యూత్ వీధి, 23వ వార్డులోని రజక సంఘం మడేల్లయ్య టెంపుల్ వద్ద బోరుబావి పూజలు నిర్వహించి నూతన బోరు వేయించడం జరిగిందని బీజేపీ వేములవాడ పట్టణాధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ, "ఎంపీ నిధులతో ప్రజలకు అవసరమైన మౌళిక వసతులను అభివృద్ధి చేయడమే లక్ష్యం. నీటి సమస్యను తగ్గించేందుకు బోరుబావి ఎంతో ఉపయోగపడుతుంది. కేంద్ర ప్రభుత్వ సహకారంతో వేములవాడ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు ప్రతాప రామకృష్ణ,వికాస్ బాబు, రేకుల రాజ్ కుమార్, సంటి మహేష్, బచ్చు వంశీకృష్ణ, చిక్కుడు మల్లేశం పాల్గొనగా, రజక సంఘం నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## శ్రీ భక్త మార్కండేయ స్వామి జీవితం సత్యనిష్ఠ - భక్తి సేవా భావానికి ప్రతీక

**- పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు : శ్రీపతి రవీందర్**

**- ఘనంగా శ్రీ మార్కండేయ స్వామి జయంతి వేడుకలు**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, బూరుగుపల్లి గ్రామంలో బుధవారం పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో బుధవారం శ్రీ భక్త మార్కండేయ స్వామి వారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి కుల బంధువులు శ్రీ మార్కండేయ స్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పద్మశాలి సేవా సంఘం గ్రామ అధ్యక్షులు శ్రీపతి రవీందర్ మాట్లాడుతూ, శ్రీ భక్త మార్కండేయ స్వామి జీవితం సత్యనిష్ఠ, భక్తి, సేవాభావానికి ప్రతీక అని పేర్కొన్నారు. యువత ఆయన ఆదర్శాలను అనుసరించి సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. కుల ఐక్యతను మరింత బలపరచుకుంటూ, సంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెంచాల సౌమ్య–మహేష్, ఉపసర్పంచ్ కల్లెపల్లి చంద్రయ్య, వార్డు సభ్యులు, పద్మశాలి సేవా సంఘం ఉపాధ్యక్షులు కారంపూరి రాజేంద్ర ప్రసాద్, ప్రధాన కార్యదర్శి మ్యాన వెంకటేష్, గౌరవాధ్యక్షులు పచ్చునూరి సుధాకర్, కోశాధికారి పచ్చునూరి దామోదర్ తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం నూతన గ్రామ పంచాయతీ పాలకవర్గానికి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరితంగా ముగిసింది.

## ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ప్రాణాలను కాపాడుకోండి

**- అడిషనల్ డి సి పి వెంకటరమణ**




కుషాయిగూడ (ప్రశ్నన్యూస్) మల్కాజిగిరి పోలీసు కమిషనరేట్ కుషాయిగూడ జోన్ ఏసీపీ కార్యాలయంలో అరైవ్ అలైవ్ కార్యక్రమంపై విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి అదనపు డీసీపీ ఎన్.వెంకట రమణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఆదేశాల మేరకు ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రయాణాలు సాగించే ప్రజలు సురక్షితంగా ప్రయాణించి ఇంటికి తిరిగి వెళ్లాలనే ఉద్దేశ్యంతో అరైవ్ అలైవ్ అనే 10 రోజుల కార్యక్రమాన్ని తీసుకుని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో పోలీసులు అవగాహన సదస్సులు, కార్యక్రమాలు ఏర్పాటు చేశామని మల్కాజిగిరి పోలీసు కమిషనరేట్ అదనపు డీసీపీ ఎన్.వెంకట రమణ తెలిపారు. అరైవ్ అలైవ్ కార్యక్రమం అన్నివర్గాల ప్రజల్లోకి వెళ్లేందుకు కృషి చేయాలని సూచించారు. అందుకోసం అన్ని కాలనీలలో, ప్రధాన కూడళ్లలో, కమ్యూనిటీ హాళ్లలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఆటో డ్రైవర్లు, వాహనాదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని కోరారు. ముఖ్యంగా వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడుపరాదని, సెల్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని, రాంగ్ సైడ్ లో ఓవర్ టేక్ చేయరాదని తెలిపారు. అలాగే సీట్ బెల్ట్, హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపరాదని, సిగ్నల్ జంప్ చేయరాదని తెలిపారు. రోడ్ సేఫ్టీ నిబంధనలు పాటించకపోవడంతో పలు ప్రాంతాల్లో ప్రజలు, వాహనదారులు ప్రమాదాలకు గురై తమ విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని అదనపు డీసీపీ ఎన్.వెంకటరమణ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతీ ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడిపి సురక్షితంగా ఇంటికి వెళ్లాలని మీకోసం మీ కుటుంబ సభ్యులు ఎదురు చూస్తుంటారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ ఏసీపీ వై. వెంకట్ రెడ్డి, కుషాయిగూడ సీఐ ఎల్.భాస్కర్ రెడ్డి, ఎస్సైలు సుధాకర్ రెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## భక్త మార్కండేయ స్వామి భక్తి - ధర్మం - నిబద్ధతకు ప్రతీకగా నిలిచారు

**- పద్మశాలి సంఘం అధ్యక్షులు : వేముల అశోక్**

**- తడగొండలో ఘనంగా మార్కండేయ స్వామి జయంతి వేడుకలు**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, తడగొండ గ్రామంలోని శ్రీ దత్తసాయి ఆలయంలో బుధవారం శ్రీ భక్త మార్కండేయుని జయంతిని పురస్కరించుకొని పద్మశాలి సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కండేయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పద్మశాలి సంఘం అధ్యక్షులు వేముల అశోక్ మాట్లాడుతూ, భక్త మార్కండేయుడు భక్తి, ధర్మం, నిబద్ధతకు ప్రతీకగా నిలిచారని, ఆయన జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకొని సన్మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి వెంకటేశం దూస రాజేశం, మ్యాన జలందర్, వేముల సదానందం, మండల పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు వేముల సత్యనారాయణతో పాటు పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# అక్రమ షెడ్లలో ఏర్పాటు చేసిన శ్రీ బాలాజీ వైన్స్

- మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఏసిపి కృష్ణమోహన్ కనుసైగల్లో ఏర్పాటైన భారీ షెడ్
- అక్రమ షెడ్డు కు విద్యుత్ కనెక్షన్ ఎలా ఇచ్చారని స్థానికుల అనుమానాలు
- అక్రమ షెడ్ లో ఏర్పాటు చేసిన వైన్స్ తో ఎఫ్సిఐ గోడౌన్ కి వెళ్లే వాహనాలకు ఇబ్బంది
- వాహనదారుల ఇబ్బందులు పట్టించుకోని ట్రాఫిక్ పోలీస్ లు
- మున్సిపల్ అధికారులు నోటీసులు ఇచ్చి ముడుపులు దండుకున్నారంటూ వాహనదారుల ఆరోపణ
- ఏసిపి కృష్ణమోహన్ అవినీతితో ఏర్పడ్డ అక్రమ షెడ్డు అంటూ స్థానికుల ఆగ్రహం






నాచారం(ప్రశ్న న్యూస్) ఒక్క అధికారి అవినీతి వందల మందికి అనేక ఇబ్బందులను కలిగిస్తుంది కానీ ఆ అధికారికి డబ్బు సంపాదన లక్ష్యం ఒక అధికారి తన స్వార్థానికి అక్రమ షెడ్ ఏర్పాటు కు చర్యలు తీసుకోకుండా జిహెచ?ంసి నిబంధనలను అమలు చేయకుండా అవినీతికి పాల్పడడంతో దాని వెనక ప్రజల అవస్థలు అన్ని ఇన్ని కావు ఆ అధికారి డబ్బు వ్యామోహంతో తన అధికారాన్ని పణంగా పెట్టి లంచాలకు దాసోహం కావడం ప్రజలకు శాపంగా మారింది అప్పటి కాప్రా సర్కిల్ ఏసిపి కృష్ణమోహన్ ప్రస్తుతం ఇంచార్జ్ జోనల్ సిపిగా విధులు నిర్వహిస్తున్నారు కానీ ప్రజల అవస్థలు మాత్రం రోజురోజుకు తీవ్రమవుతున్నాయి. మల్లాపూర్ లోని శ్రీ బాలాజీ వైన్స్ పార్కింగ్ వాహనాలతో ఇబ్బంది పడుతున్న ఎఫ్సిఐ గోడంకు వెళ్లే ప్రధాన రహదారి ప్రయాణం ఇబ్బంది కరంగా మారిందని వాహనదారులు ఆరోపిస్తున్నారు. మల్లాపూర్ ఎలిఫెంట్ చౌరస్తా నుండి ఎఫ్సీఐ గోడౌన్, చర్లపల్లి రైల్వే స్టేషన్ కి వెళ్లే ప్రధాన రహదారిపై శ్రీ బాలాజీ వైన్స్ ను మున్సిపల్ అనుమతులు లేకుండా అక్రమ భారీ షెడ్ ఏర్పాటు చేసి అందులో వైన్స్ ను ప్రారంభించారు. దానితో ఆ దారిలో వెళ్లే పెద్దపెద్ద వాహనాలకు ఇబ్బంది కలుగుతుందని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్న శ్రీ బాలాజీ వైన్స్ యజమాన్యం చీమకుట్టినట్లు కూడా వ్యవహరించడం లేదంటూ వాహనదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీ బాలాజీ వైన్స్ యాజమాన్యం ఆర్థిక దాహానికి



అధికారులు దాసోహం అవడంతో మున్సిపల్ అధికారులు షెడ్డు నిర్మాణానికి పూర్తిగా సహకరించారు విద్యుత్ శాఖ అధికారులు అక్రమ కనెక్షన్లు ఇచ్చారని మున్సిపల్ అనుమతులు లేకుండా విద్యుత్ శాఖ అధికారులు ఏ ప్రతిపాదికన మీటర్లు ఇచ్చారో వాళ్లకే తెలియాలి. సమస్యలతో ఉన్న వాహనదారులు పట్టించుకోని జిహెచ?ంసి అధికారులు. ఎలిఫెంట్ చౌరస్తా నుండి ఎఫ్ సి ఐ గోడౌన్ వెళ్లే ప్రధాన రహదారి కొంతవరకే పెద్ద రోడ్డుగా ఉండడంతో కొంతవరకు లేకపోవడంతో హనాదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నిత్యం ట్రాఫిక్ జాంపై ట్రాఫిక్ పోలీసులు కఠినంగా వ్యవహరించాలని ట్రాఫిక్ పోలీసుల నిర్లక్ష్యం వల్ల వాహనదారు అనేక ఇబ్బందులకు గునవుతున్నారని వాహనాదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎఫ్సీఐ గోడౌన్ సెంట్రల్ డివైడర్ చివరి నుండి ఎలిఫెంట్ చౌరస్తా వరకు రోడ్డు చిన్నగా ఉండడంతో పెద్ద వాహనాలు వెళ్లే ప్రధాన రహదారి కావడంతో ఇబ్బంది పడుతున్న టూవీలర్, కారు వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నామని ట్రాఫిక్ జామ్ 4 గంటల నుండి రాత్రి 7:00 వరకు ఇబ్బందిని ఎదుర్కొంటున్నామని వాహనదారులు తెలిపారు. మున్సిపల్ శాఖ టౌన్ ప్లానింగ్ ఏసీపి, ప్రస్తుతం ఇంచార్జ జోనల్ సిపిగా విధులు నిర్వహిస్తున్న కృష్ణమోహన్ అవినీతికి, ట్రాఫిక్ పోలీస్ ల నిర్లక్ష్యానికి ఇబ్బంది పడుతున్న వాహనదారులు పట్టించుకోని అధికారులు చోద్యం చూస్తున్న ప్రభుత్వం అని వాహనదారులు పెద్ద ఎత్తున ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జోనల్ కమిషనర్ స్పందించి మున్సిపల్ అనుమతులు లేకుండా అక్రమంగా ఏర్పాటు చేసిన బాలాజీ మైన్స్ షెడ్డును పూర్తిగా తొలగించాలని, ట్రాఫిక్ పోలీసులు స్పందించి ట్రాఫిక్ జామ్ చూడాలని వాహనాదారులు కోరుతున్నారు.


# సీతాఫలమండిలో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం

**ఇంటర్ కాలేజీ పక్కనే ఫెన్సింగ్ లేని విద్యుత్ ట్రాన్స్ఫర్**

**ఎప్పుడు ప్రమాదం జరుగుతుందోనన్న భయం**

**నిర్లక్ష్యపు నీడలో విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక కార్పొరేటర్**






సీతాఫలమండి (ప్రశ్న న్యూస్) సీతాఫలమండి ప్రాంతంలో ఇంటర్ విద్యార్థుల కోసం టెంపరరీగా ఏర్పాటు చేసిన కాలేజీ వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫర్ స్థానికులను భయాందోళనకు గురి చేస్తోంది. ఫెన్సింగ్ లేకుండా, ఎలాంటి భద్రతా చర్యలు తీసుకోకుండా ట్రాన్స్ఫర్ ఏర్పాటు చేయడం అధికారుల ఘోర నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారిందిని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోజూ వందలాది మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానికులు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తారని చిన్న అజాగ్రత్త జరిగిన ప్రాణాంతక ప్రమాదంగా



మారే పరిస్థితి నెలకొన్న పరిస్థితి అధికారుల దృష్టికి స్థానిక కార్పొరేటర్ దృష్టికి రాకపోవడం వల్ల బాధ్యతారాహిత్యానికి నిదర్శనం అని స్థానికులు మండిపడుతున్నారు. ట్రాన్స్ఫర్ పరిసరాలు ఆశుభ్రానికి నిలయంగా మారాయని ట్రాన్స్ఫర్ ఉన్న ప్రాంతం ప్రస్తుతం చెత్త కుప్పలు ప్లాస్టిక్ వ్యర్థాలు మురికి నీరు తో నిండిపోయి ఉంది. వర్షాకాలం వేళ నీరు నిలిచినట్లయితే విద్యుత్ షాక్ ప్రమాదం మరింత పెరుగుతుందో అన్న భయాందోళనలో ఉన్నామని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు.



### ప్రమాదం జరిగితే ఎవరి బాధ్యత.?

రక్షణ కోసం ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, ట్రాన్స్ఫర్?ను సురక్షిత ప్రాంతానికి మార్చాలని పలుమార్లు స్థానికులు అధికారుల, కార్పొరేటర్ దృష్టికి తెచ్చిన ఇప్పటి వరకు స్పందన శూన్యం.
పిల్లలకు ఏదైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు.? అంటూ తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

### సీతాఫలమండి డివిజన్ పై కార్పొరేటర్ హేమా నిర్లక్ష్యం

సీతాఫలమండి డివిజన్లో అనేక సమస్యలు ఉన్న వాటిని పరిష్కరించడంలో స్థానిక కార్పొరేటర్ సామల హేమ పూర్తిగా విఫలం చెందిందన్న ఆరోపణలు జోరుగా ఉన్నాయి.
ఈ మొత్తం వ్యవహారంపై స్థానిక కార్పొరేటర్ సామల హేమతో పాటు విద్యుత్ శాఖ, మున్సిపల్ అధికారులపై స్థానికుల నుండి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.
ప్రజా ప్రతినిధిగా ఉండి కూడా సమస్యను పట్టించుకోకపోవడం అసమర్థ పాలనకు అద్దం పడుతోంది అనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

### విద్యార్థుల రక్షణ కోసం వెంటనే ఏర్పాటు చేయండి

విద్యార్థుల రక్షణ కోసం అధికారులు స్పందించివెంటనే ట్రాన్స్ఫర్ చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, ఆప్రాంతాన్ని శుభ్రపరచాలి విద్యార్థుల భద్రతకు శాశ్వత పరిష్కారం తీసుకురావాలి. ప్రమాదం జరిగాక స్పందించే అధికార యంత్రాంగం కాకుండా ప్రమాదం జరగకముందే చర్యలు తీసుకునే పాలన కావాలని సీతాఫలమండి ప్రజలు కోరుతున్నారు. దీనిపై విద్యుత్ శాఖ అధికారులు స్థానిక కార్పొరేటర్ వెంటనే స్పందించి తీరుస్తారో లేక డివిజన్ లో ఉన్న అనేక సమస్యలలో ఇది ఒకటి అని వదిలేస్తారో వేచి చూడాలి.

# రాజకీయాల్లో మహిళలు కీలకపాత్ర పోషించాలి

**- కల్వకుంట్ల కవిత**

**ప్రజా క్షేత్రంలో పోరాటానికి సిద్ధం కండి**

**మహిళలు అన్నిరంగంలో అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మహిళలు రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలని రాజకీయాల్లో మహిళలు కీలకపాత్ర పోషించాలని అన్ని రంగాల్లో మహిళలు ముందుండాలని రాజకీయాల్లో మహిళలు కీలక పాత్ర పోషించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ప్రముఖ సంఘ సేవకులు శ్రీ వాణి ని సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజకీయాల్లో మహిళలు కీలకపాత్ర పోషించాలని, ఇంటికి దీపం ఇల్లాలు అన్నట్టు రాజకీయాల్లో మహిళలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందని, నేటి మహిళలు రాజకీయాల్లో కీలక పాత్ర పోషించాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్ సింగ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు రామిడి వెంకట్ రెడ్డి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దొరికినంత దండుకున్న అదనపు కలెక్టర్

**- సస్పెండైన అదనపు కలెక్టర్ ఇంట్లో సోదాలు**

**- కిలోల కొద్దీ బంగారం స్వాధీనం - కోట్లాది రూపాయలు అక్రమ ఆస్తులు గుర్తింపు**




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** పాఠశాల అనుమతికి సంబంధించి గత ఏడాది డిసెంబర్లో రూ.60 వేలు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)కి పట్టుబడి, సస్పెన్షన్కు గురైన హన్మకొండ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకట్ రెడ్డి నివాసంలో ఏసీబీ అధికారులు ఈరోజు సోదాలు నిర్వహించారు. ఆయన ఇల్లుతో సహా మొత్తం ఏడు చోట్ల సోదాలు నిర్వహించిన అధికారులు భారీగా ఆస్తులను గుర్తించారు. వీటి విలువ సుమారు రూ.7.69 కోట్లు ఉంటుందని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. సోదాల్లో సుమారు రూ.4.65 కోట్లు విలువైన విల్లాతో పాటు ఒక ఫ్లాట్?ను గుర్తించారు. అలాగే, రూ.60 లక్షల విలువ చేసే ఒక దుకాణం, రూ.65 లక్షల విలువైన ఎనిమిది ఓపెన్ ప్లాట్లు, 14.5 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. బహిరంగ మార్కెట్లో వీటి విలువ మరింత ఎక్కువగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇదే కాకుండా, రూ.30 లక్షల నగదు, రూ.44.03 లక్షల బ్యాంకు బ్యాలెన్స్, 297 గ్రాముల బంగారు ఆభరణాలను కూడా గుర్తించారు.

# విజయ్ పార్టీ గుర్తుపై ఉత్కంఠ

**- ఈసీ పరిశీలనలో దరఖాస్తు**



**చెన్నై (ప్రశ్న న్యూస్)** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న వేళ, స్టార్ హీరో విజయ్ తన పార్టీ 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) కోసం కామన్ సింబల్ (ఉమ్మడి గుర్తు) దక్కించుకోవడంపై తీవ్రంగా దృష్టి సారించారు. ఒకవైపు 'జననాయగన్' సినిమా వివాదం, మరోవైపు సీబీఐ విచారణ వంటి సవాళ్లు ఎదుర్కొంటున్నా, ఆయన మాత్రం తన ఎన్నికల వ్యూహాలకు పదును పెడుతున్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అధికార డీఎంకే లేదా బీజేపీతో పొత్తు పెట్టుకోబోమని విజయ్ ఇప్పటికే స్పష్టంగా ప్రకటించారు. దీంతో తమిళనాడులో డీఎంకే కూటమి, ఏఐఏడీఎంకే-బీజేపీ కూటమి, నామ్ తమిళ్ కట్చి, టీవీకే మధ్య చతుర్ముఖ పోటీ ఏర్పడే అవకాశాలు బలపడ్డాయి. ఈ నేపథ్యంలో కొత్తగా బరిలోకి దిగుతున్న తమ పార్టీకి ఉమ్మడి గుర్తు చాలా అవసరమని టీవీకే భావిస్తోంది. ఉమ్మడి గుర్తు కేటాయించాలని కోరుతూ టీవీకే చేసుకున్న దరఖాస్తు ప్రస్తుతం కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) పరిశీలనలో ఉంది. ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా అవసరమైన అన్ని వివరాలు, సంఖ్యాపరమైన సమాచారాన్ని పార్టీ సమర్పించినందున, గుర్తు లభించడంపై పార్టీ వర్గాల్లో బలమైన ఆశాభావం వ్యక్తమవుతోంది. గుర్తింపు లేని పార్టీ అయినప్పటికీ, తమకు అనుకూల నిర్ణయం వస్తుందని వారు ధీమాగా ఉన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడానికి ముందే ఈసీ గుర్తుపై నిర్ణయం తీసుకోవచ్చని, ఇది పార్టీకి వ్యూహాత్మకంగా కలిసొస్తుందని అంచనా వేస్తున్నారు. గుర్తును ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు తగినంత సమయం లభిస్తుందని భావిస్తున్నారు. సమాచారం ప్రకారం, టీవీకే సుమారు పది గుర్తుల జాబితాను ఈసీకి అందించింది. వాటిలో ఆటోరిక్షా, క్రికెట్ బ్యాట్, విజిల్ వంటి గుర్తులపై పార్టీ శ్రేణుల్లో ఆసక్తి నెలకొంది. వీటిలో ఏ గుర్తు కేటాయించినా ప్రజలకు సులభంగా చేరువ కావచ్చని వారు భావిస్తున్నారు. స్థాపిత పార్టీలకు ప్రత్యామ్నాయంగా నిలబడాలని చూస్తున్న విజయ్ పార్టీకి, ఎన్నికల గుర్తు కేటాయింపు రాబోయే రోజుల్లో అత్యంత కీలకం కానుంది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588